ఫిబ్రవరి - 2016

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

సామ్రాట్ కొడవటికంటి

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 150/-

పోషక చందా రూ. 1000/-

జీవిత చందా రూ. 3000/-

విడి ప్రతి రూ. 15/-


**మా చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28

ఒంగోలు - 523001

ఫోన్ : 08592-231281

సెల్ : 9704255416


## లోపలి పేజీల్లో...


సంపాదకీయం ఎడిటర్ 02

అపొస్తలుడు కొడవటికంటి 03

లియో టాల్‌స్టాయ్ ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 06

ఐదు రొట్టెలు - రెండు చేపలు?
మామయ్య కథలు 09

బైబిలు చరిత్ర ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 10

ఎఫెసు సంఘము 13
బ్రదర్ కె. సామ్రాట్‌గారు

సమాజములోని స్త్రీల లక్షణాలు 17
శ్రీమతి కమలాసామ్రాట్‌గారు

ఇతర మతగ్రంథాలను..... 18
రెవ.డా॥కె.జోసఫ్‌గారు

సొదొమ-గొమొఱ్ఱా పట్టణములు 19
రెవ.డా॥ కొడవటికంటి విక్రాంత్

ముంగురులు శ్రీమతి రిబ్కా విక్రాంత్ 22

అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ 24
శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు


India Evangelistic & Relief Fellowship

| EVANGELISM | RELIEF |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ ..... | రూ. 3,000/- | |
| టైటిల్ 3వ పేజీ ..... | రూ. 2,000/- | |
| లోపలి పేజీ ..... | రూ. 1,000/- | |

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాకాంక్షలు.

పరిశుద్ధత మాస పత్రిక ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు పాఠకులు చూపిస్తున్న అభిమానము, వారి ప్రార్థనలు మాకు ఎంతో బలాన్ని ఇస్తున్నాయి. ఈ రోజుల్లో పత్రిక రన్ చేయటం కత్తి మీద సాము లాంటిది అయినప్పటికీ, ఎంతటి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పాఠకులను నిరుత్సాహపరచటానికి మాకు మనసు రాక ఎలాగోలా ప్రతి నెలా పత్రికను విడుదల చేస్తున్నాము. ఎప్పటికప్పుడు ప్రతి నెలా మేము పత్రిక విడుదల కొరకు ప్రభువు వైపే చూస్తున్నాము. అయితే చాలామంది పాఠకులు పత్రికను చాలాకాలంగా ఉచితంగానే పొందుతున్నారు. పత్రిక కావాలని చాలామంది ఉత్తరాల ద్వారా, ఫోన్ ద్వారా అడుగుతూనే ఉన్నారు. పత్రికను పొందే ప్రతి ఒక్కరూ సంవత్సర చందా రూ. 150/- లు పంపడం ద్వారా మేము అనేకమందికి పంపగలము. పాఠకులు దయతో అర్థంచేసుకోగలరని ఆశిస్తున్నాము.

పాఠకులకు మరొక మనవి. పత్రికలో మేము ప్రచురిస్తున్న శీర్షికల గురించి మీ స్పందన కోరుతున్నాము. ఎందుకంటే మీ స్పందన ద్వారా మీ అభిరుచులకు తగిన ప్రసంగాలు, సీరియల్స్, ఇంకా మీకు నచ్చే ఆర్టికల్స్ ప్రచురిస్తాము. అలాగే బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా మీరు బైబిల్ జ్ఞానం సంపాదించుకోగలరు. ఏది ఏమైనప్పటికీ "పరిశుద్ధత" మాస పత్రిక మీ ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగపడాలని మేము చాలా కృషి చేస్తున్నాము కాబట్టి, మీ యొక్క సహాయ సహకారాలను కోరుతున్నాము. ప్రభువు మిమ్ములను, మీ కుటుంబాలను దీవించును గాక!

-ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

23

– కొడవటికంటి

"గెత్సెమనే చోటుకు నువ్వు కూడా వెళ్ళావా?" అని సౌలు అడిగాడు.

ఔను అన్నట్లు తల ఊపి చెప్పనారంభించాడు.

"ఆ రోజు రాత్రి అంటే ఆయన శిష్యుల పాదాలు కడిగిన రోజు ఆయన ప్రవర్తనంతా చాలా క్రొత్తగా అనిపించింది. పట పాడి బయలుదేరుతుంటే నేను వారిని దూరంగా అనుసరించాను. యేసు వారి వెంట వెళ్తున్న సంగతి వారికి తెలియదు. నేను ఆఖరిక్షణంలో వారిని వెంబడించాలని నిశ్చయించుకొన్నందున, నేను కప్పుకొనిన నార వస్త్రము తప్పితే ఇక నా శరీరము మీద ఏ వస్త్రము లేదు. నేను తోటలో దూరంగా దాక్కొని చూస్తుంటే, ఆయన ఆతురపడి ప్రార్థన చేస్తూ మధ్యలో కొంచెం దూరం కునికుపాటు పడుతున్న పేతురు యాకోబు యోహానుగారి దగ్గరికి వెళ్ళి మళ్ళీ వచ్చి ప్రార్థన చేస్తున్నాడు" సౌలు ఆసక్తిగా వింటున్నాడు.

"ఇంతలో పెద్ద సైన్యనము దివిటీలతో రావటం చూచి పారిపోదాము అనుకున్నాను కాని, నేనున్న చోటు నుండి నిలబడితే సైనికుల కంటబడతానని అలాగే కదలకుండా కూర్చున్నాను. సైనికులు ప్రభువైన యేసు చుట్టూ ఉన్నారు. తర్వాత ఒక్కసారిగా వెనక్కు పడిపోయారు. మళ్ళీ లేచి నిలుచున్నారు. నాకు వారి మాలేవీ వినబడుట లేదు. మొదటికంటే ఇప్పుడు సైనికుల మాటలు పెద్దగా వినబడు తున్నాయి. పేతురుగారు కత్తి దూసి ఎవరినో కొట్టటం చూశాను. ప్రభువు వెంటనే పేతురుగారిని వారించి, క్రిందపడి పోయిన వస్తువు ఏదో తీసి ప్రధాన యాజకుని దాసుని చెవికి తగిలించాడు. తరువాత ఒక్క ఉదుటున శిష్యులందరు ప్రభువును వదలి పారిపోవటం చూశాను" చెప్తున్నాడు మార్కు.

"వారు ప్రభువును తీసుకొని వెళ్తుంటే నేను హిన్నోము వైపుగా పరుగెత్తాలనుకున్నాను. ఇంతలో ఒక సైనికుడు నన్ను చూసి, చెయ్యి చాపి నన్ను పట్టుకున్నాడు. నా శరీరమంతా గడగడా వణికిపోయింది. ప్రభువును తీసుకొని, సైనికులు ముందుకు వెళ్ళిపోతున్నారు. ప్రభుతీవు దూరమయ్యే కొద్దీ నాకు భయం ఎక్కువైంది. కాని ఎందుకో ఒక్కసారిగా ధైర్యము చేసి అతని చేతిలో నుండి విడిపించుకొని పరుగెత్తాను. అయితే నా దిగంబర శరీరము మీద నారబట్ట, అతని చేతుల్లో ఉండిపోయింది. అయినా దిగంబరినై పారిపోయి ఆ చీకట్లో, రాత్రి మీరు ప్రవేశించిన వెనుక ద్వారము నుండి వచ్చాను" అని ముగించాడు.

మార్కు మాట్లాడుతున్నంత సేపు రెప్పవాల్చకుండా, ఒక విద్యార్థిలాగా సౌలు వింటున్నాడు. ప్రభువును ఆఖరిసారిగా శిష్యులతో ఒక రాత్రి చాలాసేపు చూడగలిగిన అదృష్టం మార్కుది అనుకున్నాడు.

"ఆ రాత్రి మీ అమ్మగారికి, నాన్నగారికి ఈ సంగతి చెప్పావా?" అని అడిగాడు.

"లేదు, నాకు భయంవేసి ఎవరితో మాట్లాడలేదు. ఉదయాన్నే మా మామ విచారంగా, దాదాపు ఏడుస్తున్నట్లు గానే ఇంట్లోకి వచ్చాడు. వస్తూనే 'నజరేయుని, సిలువ వేయుటకు సైనికులు పిలాతు వద్ద నుండి గొల్గొతా వైపుగా తీసుకొని వెళ్తున్నారు' అని చెప్పాడు. అప్పుడు మా అమ్మ పెద్దగా ఏడుస్తూ వీధిలోకి వెళ్ళింది" అని చెప్పాడు మార్కు.

"మీ మామకి నజరేయుడు ఇంతకుముందు తెలుసా?" ఆశ్చర్యపోతూ అడిగాడు. తనకి తెలిసినంతవరకు తను యెరూషలేములో చదివేకాలంలో నజరేయుని విషయం వినబడలేదు. మరి బర్నబాకు యేసు పరిచయము, స్నేహము ఎప్పుడు కలిగినవి అని అనుకున్నాడు.

"ఒకసారి మా మామగారు యెరికో పట్టణంలో ఆయనను కలిసి మాట్లాడినాడట. యేసు 'నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకు పంచి ఇచ్చి, నీవు వచ్చి నన్ను వెంబడించుము' అన్నాడట. మామగారికి యేసును వెంబడించుట ఇష్టమే. అభ్యంతరం ఏమి లేదు. కాని కలిగినవన్నీ అంతా అమ్మటం, ఏదో కొద్దిగా అయితే ఆలోచించవచ్చు. కాని ఆయన

కలిగినవన్నియు అమ్మమన్నాడు అని చాలా బాధపడి వ్యసనపడ్డాడు. అప్పటి నుండి సిలువ వేయబడిన రోజు వరకు అదే వ్యధలో ఉండేవాడు. కాని ఆయనను సిలువ వేసిన రోజున అరిమతయి యోసేపుగారు, ధర్మశాస్త్ర ఉప దేశకుడైన నికోదేముగారు, మరి కొందరు యేసుక్రీస్తును బహిరంగముగా ఒప్పుకొని, సన్‌హెడ్రిన్ సభ యొక్క సభ్యత్వం కోల్పోయారు. అంతే అప్పటి నుండి మా మామ ఎంతో ప్రశాంతంగా జీవిస్తున్నాడు" అన్నాడు మార్కు.

"జీవిస్తున్నాడు" అన్న మాట సౌలు హృదయంలో పెద్దగా అరుస్తున్నట్లుగా మ్రోగుతుంది. ఔను యేసు ద్వారానే జీవము.

అడుగుల శబ్దం. అది బర్నబాదే. సౌలు అల్పాహారం ముగించి లేచాడు. తనకి తెలుసు బర్నబా తన విషయం శిష్యులతో మాట్లాడి తనను తీసికొని వెళ్తాడని.

బర్నబా సంతోషంతో వచ్చాడు. వస్తూనే "గమలియేలు గారి ఆశ్రమంలోని వస్తువులు, వస్త్రములు, తీసుకొని వెళ్దామా?" అని అడిగాడు.

"అంత ఖరీదైన వస్తువులతో ఇక పనిలేదు" అంటూ బయలుదేరారు. మార్కుతో కలసి మేడగది దిగివచ్చి, ప్రధాన వీధిలోకి వచ్చిన తర్వాత కుడిప్రక్కకు తిరిగి సిలోయము అనే కోనేటిని చుట్టుకొని సొలొమోను మండపము మీదుగా శిష్యులు విడిది చేసిన మండపంలోకి ప్రవేశించారు.

యోహాను, యాకోబు, పేతురు, ఫిలిప్పు, ప్రభువు తమ్ముడైన యాకోబు మాత్రమే ఉన్నారు. మిగిలిన అపొస్త లులు అందరూ సర్వలోకములో ఈ సువార్తను ప్రకటించు టకు వెళ్ళిపోయారు.

పేతురుగారిని, ప్రభువు సొంత తమ్ముడైన యాకోబు గారిని చూచినప్పుడు సీనాయి కొండ మీద దేవునితో గడిపి క్రిందకి వచ్చిన మోషే ముఖచర్మం ప్రకాశించిన తీరు గుర్తుకు వచ్చింది. అమితమైన ప్రేమ ప్రవాహముతో నిండి పొర్లుచున్న హృదయాలు అనుకున్నాడు.

దాదాపు రెండు గంటలసేపు రోగులు, ప్రార్ధన, పరిచర్య అలవాటైన పరిచర్య. మామూలు మనిషి అయితే చాలా అలసిపోతాడు అనిపించింది. ఒక్కసారి కూడా విసుకున్నట్లు కనిపించలేదు. అప్పుడప్పుడు సౌలువైపు చూస్తూ మాట్లాడు తున్నాడు. గడ్డం ఇప్పుడిప్పుడే కొంచెం తెల్లబడుతుంది. భారి మనిషి అయినందున క్రిందికి వంగి మాట్లాడటం కొంచెం కష్టంగా అనిపించింది పేతురు గారికి.

రెండవజాము ముగిసేటప్పటికి వేడిగాలులు మొదల య్యాయి. దేవాలయం వెలుపల ఒక ప్రాకారము దేవుని దయవలన అనుగ్రహింపబడినది. అక్కడ మరియమ్మ గారు, ఆమె సోదరి సలోమి, జెబదయి కుమారుల తల్లి, అరవై సంవత్సరాలు దాటిన వారిలో లెక్క. మగ్దలేనే మరియమ్మ, మరి నలుగురు మరియమ్మ గారికి పరిచర్య చేస్తుండేవారు.

సౌలును వెంట తీసికొని పేతురుగారు, తన బస యొద్దకు బయలుదేరాడు. ఆయన భార్య పిల్లను ఇంకా కపెర్నహూము నుండి యెరూషలేముకు తీసుకొని రాలేదు. ఆ రోజు సాయం కాలం మూడు గంటలకు యోహానుగారితో కలసి సమరయ ప్రాంతము అంటే దాదాపు 35 మైళ్ళు ప్రయాణం చేస్తారని తెలిసింది. వారితో కలసి తను కూడ సమరయ దేశం వెళ్ళాలని ఆలోచన వచ్చింది. కాని పేతురుగారి ఆలోచన ఎట్లున్నదో, తనను శిష్యులు ఏ కోవలో చేరిన వానిగా భావిస్తున్నారో, ఇంకా బయలు పడలేదు. ఏమైనా మౌనంగా ఉండటమే మంచిది అనుకున్నాడు. మధ్యాహ్నం భోజనం పేతురుగారితో కలసి ఏర్పాటు చేయబడింది. భోజనానికి కూర్చున్నప్పుడు కేఫాగారు మొదట ప్రస్తావిస్తూ "ఇప్పుడు మీరు ఏమి చేయదలచుకున్నారు?" అని అన్నాడు.

సౌలు తన యొక్క కంఠధ్వని సాధ్యమైనంత సౌమ్యంగా ఉండేటట్లు ప్రయత్నిస్తు పేతురుగారి ముఖం చూచినప్పుడు ఎంతో ప్రశాంతంగా కనిపించింది. ఏ మానవుడైనా పేతురు గారి వద్ద ప్రశాంతమైన జీవితం గడపగలరు అనుకున్నాడు. కేఫాగారి దగ్గర తను ఎంతకాలం బస చెయ్యాలో? దైవనిర్ణయం తెలియదు. కాని యెరూషలేములోని శిష్యులం దరు ఒక ప్రత్యేకమైన జనాంగముగా కనబడుతున్నారు. సరళమైన మనస్సు, ప్రశాంత వాతావరణము కనిపించలేదు.

ప్రతి ఒక్కరూ ఒకనికంటే మరొకరు తమను తాము ఘనునిగా ఎంచుకుంటున్నారు. యూదా మత ప్రవిష్టులుగా

కనబడుతున్నారు. యూదా మత సూత్రాలను వల్లించటం, మోషే నామస్మరణం, సౌలుకు కొంచెం విసుగు కలిగించాయి. పేతురుగారి ప్రశ్నకు ఏమి జవాబు చెప్పకుండా సౌలు మౌనంగా ఉండిపోయాడు. కేఫాగారు కూడ మరి వత్తిడి చెయ్యలేదు. మిగిలిన శిష్యులను ఎవరిని కలుసుకోవటం ఇష్టం లేనందువలన పేతురుగారు తనతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. కేఫాగారు వీలున్నప్పుడల్లా తనతో యేసును గురించి మాట్లాడుతుండేవాడు.

మొదటిరోజు క్రొత్తగా ఉన్నా, రెండవరోజు నుండి, కాదు మొదటి రోజు రాత్రి నుండే కేఫాగారు చిరపరిచితునిగా, స్నేహితునిగా, ఆత్మీయునిగా మారిపోయారు. రాత్రి పద కొండు గంటలకు ఆరాధన స్థలం నుండి కేఫాగారితో కలసి మేడమీద గదికి వచ్చాడు. ఆ ఇంటికి కేఫాగారి కంటే తనకే ఎక్కువ పరిచయమున్నా ఆ మేడగది కేఫాగారి సొంత ఇల్లు లాగా తన మంచి చెడ్డలు విచారించారు. పూర్వం నాలుగు సంవత్సరాల క్రితం ఉండిన పంక్తి భోజనాలు ఇప్పుడు లేవు. అందరూ తమ ఆస్తులు అమ్మి ఇప్పుడు బీదలైపోయారు. యెరూషలేము పట్టణంలో ఒకప్పుడు కోటీశ్వరులుగా ఉన్న నికోదేముగారు, అరిమతయి యోసేపుగారు ఇప్పుడు ఉండటానికి సొంత ఇల్లు కూడా లేని వారయ్యారు. ప్రభువు జ్ఞాపకార్థము, ఆయన పరిచర్య జ్ఞాపకార్థం, ఈ మేడగది మాత్రం పరిశుద్ధుల స్వాధీనంలో ఉంది.

ఈ మేడగదిలో ఇప్పుడు పేతురుగారితో కలసి ఉన్న గది చాలా సంవత్సరాలుగా తను బర్నబాతో కలసి ఉండిన గది. ఆ గది ఇదేనంటే నమ్మడానికి వీలు లేకుండా ఉంది.

మొదటి నుండి తనకు ఐశ్వర్యమును ఆరాధించే కంటే, దేవుని ఆరాధించటమే ఇష్టమైనప్పటికీ తన వస్త్రధారణ, అధిక విద్య, అందరిలో ఒక్కనిగా, అందరితో కలసి పోని య్యలేదు. ఇప్పుడు అన్ని విషయాలలో ఈ మేడగదిలోని అందరికంటే ఆఖరి వాడినని తెలుసుకున్నప్పుడు సంతోషం కలిగింది తప్ప విచారం కలుగలేదు. దేవాలయ ప్రాంగణంలో కూడుకునే యేసుప్రభువు యొక్క యూదా శిష్యుల కంటే మేడగదిలో ఎంతో నెమ్మదిగా ఉంది.

నాలుగు రోజుల తర్వాత కేఫాగారు కబురుచేస్తే సౌలు అక్కడికి వెళ్ళాడు. దాదాపు పదిమంది గ్రీకు భాష మాట్లాడే యూదులకు ఆ భాషలలో సువార్త ప్రకటించడానికి పిలిచాడు.

ఈ విధంగా ప్రతిరోజు ప్రార్ధనా స్థలానికి వెళ్ళి గ్రీకు భాష మాట్లాడై యూదులకు 'యేసే క్రీస్తు' అని బోధించుట అవసరమైంది. యూదులకు యేసుని గూర్చి చెప్పటం మొదలుపెట్టగానే, వారు వాదనకు దిగారు. తర్కించటం తనకు ఇష్టం లేదు. అయినా వారు – తర్కము తప్పించు కోవటానికి వీలు లేకుండా మాట్లాడసాగారు. తనకు అర్థమై నంత వరకు వారు సువార్త వినటానికి కాదు గాని, తనను గురించి, తన నమ్మకాన్ని గురించి తెలుసుకోవడానికి వచ్చిన వారిలాగ కనిపంచారు. తర్వాత రోజున కాని తెలియలేదు, వారు ప్రధాన యాజకుని ద్వారా పంపబడిన మనుష్యులని.

అప్పటి నుండి యూదులలో మత ప్రవిష్టులు అనేకమంది తన విషయం విచారించటానికి, తనతో తర్కించటానికి మనుష్యులను పంపించటం జరుగుతుంది. ఈ విషయంలో బర్నబా చాలా జాగ్రత్త తీసుకున్నాడు. సౌలు యొక్క రాకపోకలు క్రమబద్ధం చేశాడు. ఎప్పుడూ గమనిస్తుండేవాడు. పదిరోజులు గడిచేటప్పటికి యెరూషలేము పట్టణంలో ఎక్కడ వినినా సౌలును గురించే మాట్లాడుకుంటున్నారనే సంగతి ప్రధాన యాజకులకు అలివిమాలిన అవమానం అయింది.

ఒక రాత్రి కేఫాగారు సౌలును నిద్రలేపి ప్రయాణానికి సిద్ధమవమన్నారు. మొదట్లో సౌలుకు అర్థం కాలేదు. కాని దాదాపు పదిమంది యువకులు కూడా ప్రయాణానికి సిద్ధమై ఉన్నారు. వీరందరూ దాడిచేసేంత శక్తిగల వారైనా, శత్రువుల దాడిని త్రిప్పికొట్టగలవారు. ఎక్కడకు? ఎందుకు? అని తను అడగలేదు.

కేఫాగారు డబ్బు సంచి ఒకటి తీసుకొని వచ్చి సౌలు చేతిలో పెడుతూ "కేవునకు, భోజనమునకు సరిపోయి, కొంత మిగులుతుంది. ప్రభువు నిన్ను సదా కాపాడుతాడు. మనము త్వరలో మరలా కలుసుకుంటాము" అన్నాడు. అలా మాట్లాడేటప్పుడు కేఫాగారి గొంతు కొంచెం వణికింది. **(సశేషం)**

సీరియల్

# యౌవనస్థుడైన జార్ చక్రవర్తి

## (లియో టాల్‌స్టాయ్)



**యవ్వనస్థుడైన జార్ ఇప్పుడే పట్టాభిషేకము నొందాడు.** గత అయిదు వారాలుగా పట్టాభిషిక్తులైన రాజులవలెనే ఆయన చాలా శ్రమించసాగాడు. వచ్చిన రిపోర్టులను కాగితాల మీద సంతకము చేయడం, విదేశ రాయబారులతో మాట్లాడడం, ఇంకా ఇంకా అనేకులతో చాలా విషయాలు చర్చించడంతోనే ఎక్కువ సమయమంతా గడిచిపోయింది. అతను చాలా అలసిపోయాడు. చాలా దూర ప్రయాణం ఎండలో నడిచివచ్చిన బాటసారి గ్లాసునీళ్ళ కోసం తపించినట్లుగా ఒకరోజు విశ్రాంతికొరకు అతను తపించిపోయాడు. అదీకాక అతనికి ఒక నెల రోజులక్రితమే అందమైన తెలివిగలిగిన అమ్మాయితో వివాహము జరిగినది.

క్రిస్మస్ రోజులైనందున ఆ సాయంకాలం నిద్ర వస్తుంది. గత రెండు రోజులుగా రోజుకు రెండు గంటలు మాత్రమే నిద్రపోయాడు. అంతపని భారముగా ఉండినది. ఆ రెండు రోజులలో చాలామంది అధికారులు వారి బాధ్యతగల పరిపాలనలో రాజుగారి సంతకము కొరకు వేచియున్నారు. వారిలో ముగ్గురు ముఖ్యులు.

మొదటిగా విదేశీ వస్తువుల మీద డిర్యాట్ పెంచడము, అందువలన ప్రభువు ఖజానాకు చాలా ఆదాయము పెరుగుతుంది. తర్వాత పల్లెటూళ్ళలో కూడా సారాయి అంగళ్ళు తెరిచే గవర్నమెంటు ఆర్డరుమీద సంతకము చేశాడు. అందువలన కొన్ని వేల వేల రూపాయలు ఆదాయం వస్తుంది. మూడవదిగా బంగారు ఆభరణాలపై రాయితీ వడ్డీరేట్లు పెంచాడు. తర్వాత సైన్యములోకి క్రొత్త సిపాయిలను తీసుకోవడం, వీరు మరి ముఖ్యముగా దేశ సరిహద్దులలో పాదచారులను విచ్చలవిడిగా తిరుగకుండా దేశభద్రతకు వారికి ఎంతో విలువైన సందేశాలను జారీచేస్తారు. ఒకసారి భోజన సమయములో నాటి గవర్నమెంటు ఆర్డరును సరిచేసే విధంగా మాట్లాడాడు. ఆ విధంగా భోజన సమయంలో కూడా అలిసిపోయాడు.

పెద్దగా ఆవులించి తన గదిలోకి వెళ్ళాడు. తను ధరించిన రాజచిహ్నాలన్ని తీసివేసి పైన ధరించిన రాజ వస్త్రములను తీసి ప్రక్కన పెట్టి సోఫాలో వెల్లకిలా కూర్చుని తన భార్యకోసం ఎదురుచూచాడు. ఆమె భోజనశాల నుండి ఇంకా రాలేదు. ఇప్పుడు కొంచెం ఊరట కలిగినట్లు అనిపించింది. కాళ్ళు ముందుకు చాపి తల వెనక్కి వాల్చి కండ్లు మూసుకున్నాడు. మత్తుగా ఎదురుగా ఉన్న పటాన్ని చూస్తూ సంతోషంగా కండ్లు మూసుకున్నాడు. తనకు ఎన్నడు లేనంత మత్తు ఆవరించింది. ఇప్పుడు తన భార్య వస్తే నేను నిద్రపోతున్నట్లుగా ఆమె చూడకూడదు అనుకొంటూ కుడిచేతిని తన చెంప క్రింద పెట్టుకొని తల ప్రక్కకు ఆన్చి కూర్చున్నాడు.

తర్వాత మనందరికి జరిగినట్లుగానే అతనికి జరిగింది. అతనికి తెలియకుండానే అతడు నిద్రపోయాడు. అతనికి ఇష్టం ఉన్నా లేకున్నా గాఢనిద్రలోకి వెళ్ళిపోయాడు. చచ్చిపోయినట్లుగా అనిపించే నిద్ర అది. అలా ఎంతసేపు నిద్రించాడో అతనికి తెలియదు.

అంతలో అకస్మాత్తుగా ఓ మెత్తని చేయి అతని భుజమును మెల్లగా తట్టి లేపింది. నా భార్య వచ్చింది. ఔను నా భార్యే అనుకుంటూ కండ్లు తెరిచాడు. కండ్లు బాగా తెరిచాడు. వచ్చినది అతని భార్య కాదు. కాని ఎవరో ఓ చక్కని యవ్వనస్థుడు. ఇంతకుముందు అతనిని ఎన్నడూ చూడకపోయినా బాగా పరిచయము ఉన్న వ్యక్తి వలె కనిపించడమే కాక అతనంటే ఇష్టం కలిగింది. తనను తను నమ్ముకొనిన విధముగానే ఆ వ్యక్తిని నమ్మగలిగాడు.

తన భార్యకొరకు చూస్తుంటే అంతకు ముందెన్నడు చూడని వ్యక్తి వచ్చాడు. అతను వచ్చినందున విసుకు కలుగలేదు కాని, అతను ఇప్పుడు ఇక్కడికి రావడం చాలా సాధారణమైన విషయము అనే భావన కలిగింది.

"నాతోరా!" అన్నాడు ఆ అపరిచితుడు.

"సరే పద!" అన్నాడు యువరాజు, ఎక్కడికి వెళ్ళాలో ఎటువెళ్ళాలో కూడా తెలియకుండానే.

అతనికి లోబడడమే తన బాధ్యత అన్నట్లుగా చూస్తూ – "మనం ఎటువెళ్తాము?" అన్నాడు.

"ఈవిధముగా" అంటూ రాజు తలమీద తన చేతిని ఉంచాడు. కొంచెంసేపు రాజు జ్ఞానము కోల్పోయినట్లు అనిపించింది. అలా ఎంతసేపు ఉన్నాడో తెలియదు కాని మతి స్థిమితములోనికి వచ్చినపుడు తను ఎన్నడు ఎరుగని ప్రదేశములో ఉన్నాడు. మొట్టమొదటిగా బలమైన దుర్వాసన వచ్చే ప్రదేశముగా అనిపించింది. రెండు బలహీనమైన దీపములతో వెలిగించబడిన విశాలమైన మార్గములో నిలుచున్నట్లుగా గ్రహించాడు. ఆ దారికి ఒక ప్రక్కన పొడవైన గోడ కట్టబడి ఆ గోడలో బలమైన ఇనుప తీగలు బిగించిన కిటికీలు ఉన్నవి. మరో ప్రక్కన బలమైన తాళాలు వేయబడిన తలుపులు ఉన్నాయి. ఆ రహదారిలో గోడకి ఆనుకొని ఉన్న ఓ సిపాయి కనిపించాడు. అతను నిద్రపోతున్నాడు. ఆ తలుపుకి అవతల చాలామంది మనుష్యులు మాట్లాడుకుంటున్న శబ్దం వినవచ్చింది. ఈ అపరిచిత వ్యక్తి రాజు భుజము మీద చేయివేసి మెల్లగా ముందుకు నెట్టాడు. రాజు మారుమాట్లాడకుండా మొదటి తలుపు వద్దకు నడిచాడు.

అంతలో నిద్రపోతున్న సిపాయి మేల్కొని పెద్దగా ఆవులించి నిలుచున్నాడు. కాని – తను కాని, ఆ అపరిచితుడు కాని అక్కడ ఉన్న ధ్యాసే అతనికి లేదు. తనను మరలా మెత్తగా ముందుకు నెట్టినపుడు తలుపు సందు దగ్గరగా వచ్చి లోనికి చూడసాగాడు. అప్పుడు ఆ దుర్వాసన మరలా ఎక్కువయింది. కాని తనను ముందుకు నెట్టుతున్న చేయి తనను ఇంకా ముందుకు త్రోసింది. ఆ తలుపు రంధ్రము దగ్గర కన్నుపెట్టి లోనికి చూసినప్పుడు ఆ దుర్వాసన భరించలేకుండినది. లోపల పది అడుగుల పొడవు ఆరు అడుగుల వెడల్పు గదిలో కొందరు సూట్లు వేసుకొని కొందరు బూట్లు వేసుకొని కొందరు చెప్పులు కూడా లేకుండా ఉన్నారు. వారంతా ఆ గదిలో అటు ఇటు అలుపులేకుండా తిరుగుతున్నారు. దాదాపు ఇరవై మంది రకరకాలవాళ్ళు ఈ చివరినుండి ఆ చివరివరకు నడుస్తున్నారే కాని ఒకరినొకరు పలుకరించుకోవడం లేదు.

ఇటువంటి దృశ్యము తను ఒక జంతు ప్రదర్శనశాలలో – ఒక పులి వీరి వలెనే తన బోనులో అటు ఇటు నడవటం చూశాడు. వారిలో ఒక యవ్వనస్తుడు చాలా అందమైన వెంట్రుకలతో ఉన్నా ముఖం క్రూరంగా ఉంది. మరియొకడు యూదుడు. మరొకడు ముసలివాడు – బట్టతల, పెద్దగడ్డం రింగులు కట్టివున్నది. నాల్గవవాడు చాలా లావుగా బలంగా ఉన్నాడు. అయిదవవాడు పద్నాలుగు సంవత్సరాల కుర్రాడు. ఆరవవాడు సన్నగా నల్లగా ఉన్నాడు. తనలో తాను మాట్లాడుకుంటూ తిరుగుతున్నాడు. ఈ ఆరుగురు చాలా వేగంగా తిరుగుతూ ఉండడం ఆ రంధ్రంలో నుండి రాజు చూచాడు. ఇది ఓ కారాగారం. నిజంగా వారిని చూస్తే చాలా జాలి కలుగుతుంది. కాని మనం ఏమి చెయ్యలేము. ఈ స్థితికి కారణం వారే కదా! అనుకున్నాడు.

ఈ భావన తనకు కలుగగానే ఆ అపరిచితుడు మాట్లాడుతూ – "ఇక్కడ ఉన్నవారందరూ చెరలో ఉండడానికి నీ పేరు మీదనే ఆజ్ఞాపించ బడింది. ఇదంతా మానవుని తెలివితేటల విచక్షణా జ్ఞానముతో జరిగింది. వీరు ఇక్కడ చెరలో ఉంచబడినవారు నీకంటే నీ న్యాయాధిపతుల కంటె మంచి జీవితము గలవారే. నీ ఎదురుగా ఉన్న అందమైన యవ్వనస్తుడు ఒక హంతకుడు. నీ క్రింద పనిచేసే చాలామంది సైనికులు ఎంతమంది ప్రాణాలు నీ పేరు మీద బలిగొన్నారో వారికంటే ఇతను చాలామేలు అని నేను అంటున్నాను. అతని ప్రక్కన ఉన్నవాడు గుఱ్ఱాల దొంగ. మరొకడు ఒక వ్యాపారిని

దోచుకొని అతని చంపాడు. అతని ప్రక్కన ఉన్న యూదుడు దొంగ. గుంపు దొంగలలో ఒకడు. ఆ కనబడుతున్నవాడు గుఱ్ఱాల దొంగ. ఇతరులతో పోలిస్తే అంత హానికరుడు కాడు. అటు చూడు" అన్నాడు ఆ అపరిచితుడు.

వెంటనే రాజు ఓ పెద్ద మైదానంలో ఉన్నాడు. అక్కడ ఉర్లగడ్డ పొలాలలో నుండి ఉర్లగడ్డలు బయటకు తీయబడి రాశిగా పోసివున్నాయి. కొంచెందూరంలో తాటాకు కప్పబడిన ఇండ్లు ఉన్న చిన్న గ్రామము కనబడుతుంది. మనుష్య సంచారమెక్కడ ఏమీ కనిపించలేదు. ఈ ప్రదేశము రాజుగారి రాజ్యానికి సరిహద్దు గ్రామము. సరిహద్దు వద్ద ఒకే ఒక నల్లనివ్యక్తి తన భుజానికి తుపాకి తగిలించుకొని నిలుచున్నాడు. అతని కాళ్ళ వద్ద ఒక కుక్క ఉన్నది. రాజు ప్రక్కనే ఒక రష్యా సిపాయి తుపాకి భుజానికి తగిలించుకొని నిలుచున్నాడు. అతనికి రాజు అక్కడ ఉన్న స్పర్శ లేదు. ఆ నాయకుని చూస్తూ - "మనం ఇప్పుడు ఎక్కడున్నాము?" అని రాజు అడిగాడు.

"రష్యా సరిహద్దులలో"ని అన్నాడు అతను.

ఆకస్మికముగా తుపాకి పేలిన శబ్ధం వినిపించింది. రష్యా సైనికుడు తుపాకి పేలిన వైపు చూసి తన భుజానికి ఉన్న తుపాకి తీసి దూరంలో పరుగెడుతున్న ఇద్దరు వ్యక్తులకు గురిపెట్టి - "ఆగండి, లేకుంటే కాల్చేస్తాను" అని అరిచాడు. పరుగెడుతున్న ఇద్దరిలో ఒకడు తల త్రిప్పి బూతు మాటలు పలుకుతూ పరుగెడుతున్నాడు.

ఆ సైనికుడు తుపాకి పైకి ఎత్తి ఒక అడుగు ముందుకు వేసి పరుగెడుతున్నవానిని కాల్చాడు. వారిలో ఒకడు రెండు అడుగులు ముందుకు వెళ్ళి నేలమీదకు వంగి కొంచెం దూరం నేలమీద ప్రాకి, తలవాల్చాడు. ముందు పరుగెడుతున్న మరియొకడు పడిపోయినవాడ్ని చూసి, ఒక్క క్షణం ఆగి మరలా పరుగెడుతూ వెళ్ళిపోయాడు.

''ఇదంతా ఏమిటి?'' అన్నాడు రాజు - ఆ అపరిచితునితో.

"మన సరిహద్దులను కావలి కాచే సైనికులు వారి బాధ్యత నెరవేర్చారు" అన్నాడు.

"అయితే అతను నిజంగా చనిపోయాడా?" అని అడిగాడు రాజు.

ఆ అపరిచితుడు తన చేతిని రాజు తలమీద ఉంచాడు. ఇప్పుడు వారిరువురు ఒక కస్టమ్స్ ఆఫీసులో ఉన్నారు. చనిపోయిన ఆ వ్యక్తి యొక్క మృతదేహము ఆ ఆఫీసులో నేలమీద పెట్టబడి ఉన్నది. అతని ప్రక్కలో తుపాకి గుండు దూసుకొనిపోయి, అతని చొక్కా, ప్యాంటు రక్తంతో తడిచివున్నాయి. ఒక స్త్రీ - అతని భార్య గోడకి ఆనుకొని కన్నీళ్ళు కారుస్తున్నది. పన్నెండు సంవత్సరాల కుమార్తె దీనంగా తల్లి ప్రక్కన నిలుచుని అక్కడున్న ఆఫీసర్లను భయంగా చూస్తున్నది. ఎనిమిది సంవత్సరాల బాలుడు క్రింద పడివున్న తండ్రి దేహాన్ని చూస్తూ ఉన్నాడు. తలుపు తెరుచుకున్నది.

ఒక డాక్టరు, ఒక ఆఫీసరు, ఒక గుమస్తా లోనికి వచ్చారు. వారి వెనుక ఒక సైనికుడు వచ్చాడు. క్రింద పడివున్న శవాన్ని చూడగానే అతను నిశ్చేష్టుడయ్యాడు.

"ఈ వ్యక్తేనా సరిహద్దు దాటి పరుగెత్తినది?" అని ఆఫీసరు సైనికుని అడిగాడు.

ఆ సైనికుడు ఒణికిపోతూ "ఔనండీ!" అన్నాడు.

ఆ ఆఫీసరు కాగితాలమీద ఏదో వ్రాసుకొని ప్రక్కగా నడిచాడు. ఒక గదిలో ఒక ముసలివాడు, ఒక బాలుడు బ్రాంది తాగుతున్నారు. ఒక యూదుడు చేతిలో రూపాయినోట్లు చేత్తో పట్టుకొని బేరము సాగిస్తున్నాడు.

"నీవు చాలా తేలికగా డబ్బు సంపాదించావు" అన్నాడు.

"మరి ఇందులో ఎంత కష్టమున్నదో మీకు తెలుసా?" అన్నాడు.

"ఇదంతా చూస్తున్న రాజు ఇది భయంకరమే కాని తప్పదు" అన్నాడు.

ఆ అపరిచితుడు తన చేతిని రాజు తలమీద ఉంచాడు. ఇప్పుడు ఒక గదిలో బలహీనంగా వెలుగుతున్న దీపకాంతిలో ఓ స్త్రీ కుట్టుమిషన్ మీద గుడ్డలు కుడుతూ వుంది. ఒక బాలుడు బల్లకానుకొని నిలుచున్నాడు. తండ్రి కూతుళ్ళు ఇద్దరు గదిలో ప్రవేశించారు.


# ఐదు రొట్టెలు - రెండు చేపలు

పిల్లలూ! ఈ కథ మీ అందరికీ తెలుసు కదా! మీ మీ సండేస్కూల్‌లో వినే ఉంటారు కదూ! సరే, ఇంతకీ మీరు సండేస్కూల్‌కి వెళ్తున్నారా? సండేస్కూల్‌కి వెళ్ళడం, దేవుని గురించిన విషయాలు తెలుసుకోవడం పిల్లలకి ఎంతో ముఖ్యం. ఎందుకంటే బైబిల్‌లో ఏమి రాసి ఉందంటే "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు" అని సామెతలు 22వ అధ్యాయము 6వ వచనంలో ఉంది. కాబట్టి ఇప్పుడు మీరు ఏమి నేర్చుకుంటారో పెద్దయ్యే వరకు అదే మీరు పాటిస్తారు. మరి మీరు సండేస్కూల్ వెళ్ళి దేవుని గురించి తెలుసుకొని, బైబిల్ జ్ఞానం సంపాదించుకోవడం ద్వారా మీ జీవితాలను మీరు దేవునికి ఇష్టమైన రీతిలో మలుచుకుంటారు. లేదంటే చెడ్డ పిల్లలలో స్నేహం చేసి, చెడ్డ అలవాట్లు నేర్చుకొని ఎవరికీ ఉపయోగం లేకుండా అయిపోతుంది మీ జీవితం.




సరే, ఇప్పుడు మనం కథలోకి వద్దాం. యేసుప్రభువు సువార్త చేసే రోజుల్లో ఆయన బోధలు వినడానికి ఎక్కడెక్కడి నుండో వేలమంది వచ్చి, రోజుల తరబడి ఆయన వాక్యం వింటూ వుండేవారు. వాళ్ళలో పురుషులు, స్త్రీలు, పిల్లలు, ముసలివాళ్ళు ఉండేవాళ్ళు. యేసయ్య వాక్యం చెప్తుంటే వాళ్ళు ఆకలి గురించి కూడా పట్టించుకోకుండా వినే వాళ్ళు. అప్పుడు యేసయ్య వాళ్ళ మీద జాలిపడి, తన శిష్యులతో చెప్తాడు 'వీళ్ళు తినడానికి ఏమైనా పెట్టమని'. అప్పుడు ఒక శిష్యుడు అంటాడు 'ఇన్ని వేలమందికి భోజనం పెట్టాలంటే, చాలా ఖర్చు అయ్యిద్ది' అని. అప్పుడు యేసయ్య 'మరి, మీ దగ్గర తినడానికి ఏమైనా ఉన్నాయా?' అని అడిగితే ఎవ్వరూ ఏమి మాట్లాడరు. వాళ్ళందరూ తినడానికి ఏదో ఒకటి తెచ్చుకున్నారు. అయితే ఎవరూ ఇవ్వలేదు. అప్పుడు ఒక చిన్న అబ్బాయి అంటే మీ వయస్సు ఉండే అబ్బాయి తన దగ్గర ఐదు రొట్టెలు, రెండు చేపలు ఉన్నాయి అని చెప్తాడు. అప్పుడు యేసయ్య ఆ ఐదు రొట్టెలు రెండు చేపలు తీసుకొని, వాటిని ఆశీర్వదించినప్పుడు అవి కొన్ని వేల రొట్టెలు, చేపలు అవుతాయి. అప్పుడు. అందరిని వరుసగా కూర్చోబెట్టి, వారికి వడ్డిస్తారు శిష్యులు. వాళ్ళందరూ తిన్న తర్వాత మిగిలినవి పోగు చేస్తే 12 గంపలు మిగులుతాయి. అప్పుడు ఆ రొట్టెలు, చేపలు తిన్నవారు స్త్రీలు, పిల్లలు కాక ఐదువేలమంది పురుషులు. చాలా గొప్ప అద్భుతం కదా!

చూశారా పిల్లలూ! ఒక చిన్నపిల్లవాడు చేసిన త్యాగం ఎంత గొప్ప అద్భుతానికి దారి తీసిందో. మరి ఆ పిల్లవాడు యేసయ్యను ఎంతో ప్రేమించాడు. అందుకే తన కోసం ఏమి ఉంచుకోకుండా యేసయ్య కోసం ఇచ్చాడు. మరి మీరు యేసయ్య కోసం ఏమి ఇవ్వగలరు. మీ సమయం దేవునికి ఇచ్చినా కూడా మీరు మీ జీవితాలలో ఎన్నో అద్భుతాలు చూడగలరు. దేవుడు మిమ్మును దీవించును గాక!



# బైబిలు చరిత్ర

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

**మత్తయి**–పరిచయం

దేవుడు పాత నిబంధనలో తన ప్రజలకు వాగ్దానం చేసిన రక్షకుడు యేసేనని, ఆయన వాగ్దానాలన్నీ యేసులో నెరవేరాయని మత్తయి సువార్త చెబ్తోంది. ఈ శుభవార్త కేవలం యూదులకు మాత్రమే కాదని, ఇది యావత్ప్రపంచానికనీ కూడ ఈ సువార్త చెబ్తోంది.

యేసు జననంతో ప్రారంభమైన ఈ సువార్తలో, ఆయన బాప్తిస్మం ఆయన కెదురైన శోధనలు ఆయన బోధలు ఆయన అద్భుతకార్యలు ఆయన స్వస్థతలు ఒక చక్కని అమరికలో కనిపిస్తాయి. తర్వాత ఈ సువార్త యేసు ఇహలోక జీవితంలోని చివరి వారం గురించి ఆయన గలిలయనుండి యెరూషలేముకు చేసిన ప్రయాణం గురించి ఆయన సిలువ మరణం గురించి ఆయన పునరుత్థానం గురించి తెలియజేస్తాయి.

**విషయసూచిక**

యేసు క్రీస్తు వంశావళి, మరియు ఆయన జననం 1:1–2:23
బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య 3:1–12
యేసు బాప్తిస్మం, మరియు శోధనలు 3:13–4:11
గలిలయలో యేసు బహిరంగ పరిచర్య 4:12–18:35
గలిలయనుండి యెరూషలేముకు 19:1–20:34
యెరూషలేములోను పరిసరాల్లోను చివరి వారం 21:1–27:66
ప్రభువు పునరుత్థానం, మరియు ప్రత్యక్షతలు 28:1–20

**మార్కు**–పరిచయం

మార్కు సువార్తలో యేసు బోధల కంటె మిన్నగా ఆయన కార్యాలు మనస్సుకు హత్తుకొనేలా సరళమైన వర్ణనలో కనిపిస్తాయి. బాప్తిస్మమిచ్చు యోహాను యేసు బాప్తిస్మం ఆయన శోధనల వర్ణన తర్వాత సువార్తలో ప్రధాన భాగం యేసు కార్యాల గురించి వివరిస్తోంది. తుది అధ్యాయాలు యేసు ఇహలోక జీవితంలోని చివర వారంలో జరిగిన సంఘటనల గురించి ఆయన మరణ పునరుత్థానాల గురించి వివరిస్తున్నాయి.

**విషయసూచిక**

సువార్త ప్రారంభం 1:1–13
గలిలయలో యేసు బహిరంగ పరిచర్య 1:14–9:50
గలిలయనుండి యెరూషలేముకు 10:1–52
యెరూషలేములోను పరిసరాల్లోను చివరి వారం 11:1–15:47
యేసు పునరుత్థానం 16:1–8
పునరుత్థానుడైన ప్రభువు ప్రత్యక్షతలు, మరియు ఆయన ఆరోహణం 16:9–20

**లూకా**–పరిచయం

దేవుడు ఇశ్రాయేలుకు వాగ్దానం చేసిన రక్షకుడు సకలమానవాళి విమోచకుడు యేసేనని లూకా సువార్త తెలియజేస్తోంది. దేవుడు యేసును "బీదలకు సువార్త ప్రకటించుటకై" తన ఆత్మతో నింపాడని ప్రస్తావించిన ఈ సువార్తలో 'సంతోషనాదం' అంతర్లీనంగా కనిపిస్తోంది.

యేసు జననంతో ప్రారంభమై ఆయన పరిచర్యను బోధలను ఆయన జీవితంలోని ముఖ్యఘట్టాలను వివరిస్తూ ఆయన ఆరోహణంతో ముగిసిన ఈ సువార్తలో ప్రార్థన గురించి పరిశుద్ధాత్మ గురించి యేసు పరిచర్యలో స్త్రీల ప్రాముఖ్యత గురించి పాపక్షమాపణ గురించి ప్రత్యేక ప్రస్తావన కనిపిస్తోంది.

**విషయసూచిక**

పరిచయం 1:1-4

బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసు - జననం మరియు బాల్యం 1:5-2:52

బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య 3:1-20

యేసు బాప్తిస్మం, మరియు శోధనలు 3:21-4:13

గలిలయలో యేసు బహిరంగ పరిచర్య 4:14-9:50

గలిలయనుండి యెరూషలేముకు 9:51-19:27

యెరూషలేములోను పరిసరాల్లోను చివరి వారం 19:28-23:56

ప్రభువు పునరుత్థానం, ప్రత్యక్షతలు, మరియు ఆరోహణం 24:1-53

**యోహాను**-పరిచయం

యోహాను సువార్త "శరీరధారియై ... మన మధ్య" నివసించిన "వాక్యము" యేసేనని ప్రస్తావిస్తోంది. పాతకులు, దేవుడు వాగ్దానం చేసిన రక్షకుడు మరియు దేవుని కుమారుడు యేసేనని నమ్మి ఆయనలో జీవం పొందాలని రచయిత ఉద్దేశం. నీరు రొట్టె వెలుగు గొర్రెలు కాపరి ద్రాక్షవల్లి వంటి అతిసాధారణమైన దృష్టాంతాల ద్వారా రచయిత ఆధ్యాత్మిక సత్యాలను ప్రబోధించడం ఈ సువార్తలో విశేషాంశం.

**విషయసూచిక**

ప్రస్తావన 1:1-18

బాప్తిస్మమిచ్చు యోహాను, మరియు యేసు తొలి శిష్యులు 1:19-51

యేసు బహిరంగ పరిచర్య 2:1-12:50

యెరూషలేములోను పరిసరాల్లోను చివరి వారం 13:1-19:42

ప్రభువు పునరుత్థానం, మరియు ప్రత్యక్షతలు 20:1-31

గ్రంథ ఉపసంహారం: గలిలయలో మరో ప్రత్యక్షత 21:1-25

**అపొస్తలుల కార్యములు**-పరిచయం

యేసు తొలి శిష్యులు పరిశుద్ధాత్మ నడిపింపులో "యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును" (1:8) ఎలా సువార్త ప్రకటించారో ప్రాముఖ్యంగా తెలియజేసే అపొస్తలుల కార్యములు గ్రంథాన్ని లూకా సువార్త తరువాయి భాగంగా చెప్పవచ్చు. యూదులో ప్రారంభమై యావత్‌ప్రపంచానికి వ్యాప్తి చెందిన క్రైస్తవ ఉద్యమస్ఫూర్తి ఈ గ్రంథంలో ప్రధాన కథనం. అపొస్తలుల కార్యములు గ్రంథంలోని ప్రధాన భాగాలు మూడు: (1) యేసు పునరుత్థానం తర్వాత యెరూషలేములో ప్రారంభమైన క్రైస్తవ ఉద్యమస్ఫూర్తి; (2) పాలస్తీనాలోని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి; (3) మధ్యధరా ప్రాంతానికి, ఇంకా అవతలి తీరాలకు రోమావరకు వ్యాప్తి. యూదుల పర్వదినమైన పెంతెకొస్తునాడు యెరూషలేములో విశ్వాసులమీదకు దిగివచ్చిన పరిశుద్ధాత్మద్వారా జరిగిన కార్యాలు ఈ గ్రంథంలో విశేషాంశం.

**విషయసూచిక**

సాక్ష్యం కొరకు సిద్ధబాటు 1:1-26

(ఎ) యేసు చివరి ఆజ్ఞ, మరియు వాగ్దానం 1:1-14

(బి) యూదా స్థానంలోకి వచ్చిన వ్యక్తి 1:15-26

యెరూషలేములో సాక్ష్యం 2:1-8:3

యూదాలోను సమరయలోను సాక్ష్యం 8:4-12:25

పౌలు పరిచర్య 13:1-28:31

(ఎ) మొదటి సువార్త ప్రయాణం 13:1-14:28

(బి) యెరూషలేము సదస్సు 15:1–35

(సి) రెండవ సువార్త ప్రయాణం 15:36–18:22

(డి) మూడవ సువార్త ప్రయాణం 18:23–21:16

(ఇ) యెరూషలేములోను కైసరయలోను రోమాలోను బంధకాల్లో పౌలు 21:17–28:31

**రోమా–**పరిచయం

పౌలు రోమా సంఘాన్ని దర్శించే ఉద్దేశంతో తన రాకకు వారిని సిద్ధంచేస్తూ రోమా పత్రిక వ్రాశాడు. రోమాలో కొంతకాలం పరిచర్య చేసి వారి సహాయ సహకారాలతో స్పెయినుకు వెళ్లాలని పౌలు ఆలోచన. క్రైస్తవ విశ్వాసం గురించి, విశ్వాసాన్ని దైనందిన జీవితంలో ఆచరించడం గురించి పౌలు తన అవగాహనలను విశదీకరిస్తూ వ్రాసిన ఈ పత్రిక అతని సందేశానికి సంగ్రహరూపాన్నిస్తోంది.

**విషయసూచిక**

పరిచయం, మరియు ముఖ్యాంశం 1:1–17

మానవుని రక్షణావసరత 1:18–3:20

దేవుని రక్షణమార్గం 3:21–4:25

క్రీస్తులో నూతన జీవం 5:1–8:39

దేవుని సంకల్పంలో ఇశ్రాయేలు 9:1–11:36

క్రైస్తవ నడత 12:1–15:13

ముగింపు, మరియు వ్యక్తిగత శుభవచనాలు 15:14–16:27

**1కొరింథీ–**పరిచయం

పౌలు కొరింథీలో స్థాపించిన సంఘంలో క్రైస్తవ జీవితం గురించి విశ్వాసం గురించి తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి పౌలు ఈ పత్రిక వ్రాశాడు. ఆ కాలంలో రోమాసామ్రాజ్యంలోని అకయ ప్రాంతానికి ముఖ్యపట్టణమైన కొరింథు విభిన్న సంస్కృతులకు నిలయమై వ్యాపారానికి ధనికవర్గపు ఆడంబరజీవన శైలికి విచ్చలవిడితనానికి భిన్నమతారాధనలకు ప్రసిద్ధి చెందింది. కొరింథు సంఘంలో తలెత్తిన సమస్యల్లో కొన్ని ముఖ్య సమస్యలు సంఘంలో వర్గవిభజనలు, అనైతికజీవనం, వివాహ సంబంధమైన ప్రశ్నలు, మనస్సాక్షికి సంబంధించిన విషయాలు, సంఘంలో క్రమం, పరిశుద్ధాత్మ కృపావరాలు, మరియు పునరుత్థా నానికి సంబంధించిన ప్రశ్నలు. దేవుడనుగ్రహించిన వరాల్లో ప్రేమను అత్యంత ఉన్నతమైన వరంగా ప్రస్తావించే పదమూడవ అధ్యాయం అత్యంత ప్రజాదరణ పొందిన అధ్యాయం.

**విషయసూచిక**

పరిచయం 1:1–9

సంఘంలో వర్గవిభజనలు 1:10–4:21

అనైతిక జీవనం 5:1–7:40

క్రైస్తవులు, మరియు బహుదేవతారాధకులు 8:1–11:1

సంఘజీవితం, మరియు ఆరాధన 11:2–14:40

క్రీస్తు పునరుత్థానం, మరియు విశ్వాసుల పునరుత్థానం 15:1–58

యూదయలోని క్రైస్తవులకొరకు విరాళాలు 16:1–4

వ్యక్తిగత విషయాలు, మరియు ముగింపు 16:5–24

**2కొరింథీ–**పరిచయం

పౌలుకు కొరింథు సంఘానికి మధ్య అవగాహన లోపించిన సందర్భంలో అతను ఈ పత్రిక వ్రాశాడు. కొరింథు సంఘంలో కొందరు పౌలును వ్యతిరేకించినప్పటికీ, పౌలు మాత్రం తనను వ్యతికేరించిన వారితో సమ్మతి కోరుకోవడంతోబాటు సమ్మతి పొందినప్పుడు బహుగా సంతోషించాడు కూడ. పౌలు తన అపొస్తలత్వాన్ని సమర్థించుకోడం ఈ పత్రికలో విశేషాంశం.

**విషయసూచిక**

పరిచయం 1:1–11


పౌలు, మరియు కొరింథు సంఘం 1:12–7:16

యూదయలోని క్రైస్తవులకొరకు విరాళాలు 8:1–9:15

పౌలు తన అపొస్తలత్వాన్ని సమర్థించుకోడం 10:1–13:10

ముగింపు 13:11–14

**(సశేషం)**



బ్రదర్ కె.సామ్రాట్

# ఎఫెసు సంఘము

## (ప్రేమ కోల్పోయిన సంఘము)

"ఎఫిమి" అనుధాతువు నుండి ఎఫెసు అనుమాట వచ్చింది. ఎఫెసు అనగా వదలబడినది అని అర్ధము. ఈ సంఘకాలము క్రీ.శ. 70 నుంచి 120 వరకు. ఎఫెసు ఆసియాలోని ముఖ్యనగరము, ఈ నగరానికి మాయాబజార్ అనే పేరుంది. గొప్ప వ్యాపార కేంద్రము. ఆసియాకే వెలుగులాంటిదని పండితుల అభిప్రాయం. ప్రపంచంలోని 7 వింతలలో ఒకటైన దయానా ఆలయం ఇక్కడే వుంది. ఇది మిక్కిలి పెద్ద కట్టడం. 560 అడుగులు ఎత్తుగల శిల్పం. ఈ ఆలయంలో 100 స్తంభాలున్నాయని వినికిడి. ఈ దేవత సంతానోత్పత్తికి మూలం అని వారి నమ్మకం.

ఈ సంఘ స్థాపకుడు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడైన అపొల్లో అని అపొస్తలుల కార్యములు 18:24ను బట్టి గ్రహించవచ్చు. పౌలు మిలేతునుండి ఎఫెసుకు వర్తమా నము పంపి సంఘ పెద్దల్ని హెచ్చరించాడు. 3 1/2 సంవ త్సరాలు వీరిమధ్య పనిచేశాడు (అపొ.కా.20:17). నేను వెళ్ళిపోయిన తరువాత మీలో నుండి క్రూరమైన తోడేళ్ళు బయలుదేరునని బోధించాడు (అపొ.కా.20:29,30).

### పీఠిక

పీఠికలో ఎవరు మాట్లాడుచున్నారు?

తన కుడిచేత 7 నక్షత్రములు పట్టుకొనినాడు. ఆయన ఎక్కడ ఉన్నాడు. ఏడు దీపస్తంభముల మధ్య సంచరించు చున్నాడు. అనగా 7 సంఘాల మధ్య తిరుగుతున్నాడు (ప్రకటన 1: 13,16). గనుక సంఘాలు ఆయనకు బాధ్యత వహించాలి. ఆయన సంఘానికి చెప్పే హక్కుగలవాడు. ఆయనే సంఘానికి ప్రధానకాపరి (1 పేతురు2:25).

### మంచి విషయములు

ఎఫెసు సంఘములో 7 మంచి విషయములున్నాయి.

ఒకటి, క్రియలు బాగున్నాయి.

రెండు, చాలా కష్టపడే సంఘం.

మూడు, మంచి ఓర్పు సహనంగల సంఘం.

నాల్గు, అబద్ధ బోధకుల్ని సహించదు.

ఐదు, దుష్టులన్నా గిట్టదు.

ఆరు, భారం భరించి సువార్త చేసింది.

ఏడు, అలసట పడనేలేదు – మంచిగా ప్రభుని ప్రేమించిన సంఘం

అయితే ప్రభువు అగ్ని జ్వాలలవంటి కన్నులతో తనిఖీ చేయగా, మెచ్చుకోదగ్గ లక్షణాలు కనుగొని ప్రశంసించి నప్పటికిని, ఆయన మాత్రమే కనుగొనగల ఒక ప్రమాద కరమైన లోపం వుంది. ఎఫెసీయులలో మొదట వుండిన ప్రేమ చల్లారిపోయింది. ఈ సంగతి కన్నులకు కనబడింది. మొదట్లో ఈ సంఘము ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు అన్ని విషయాలలో ఎదిగినది (ఎఫెసీ. 4:15). ప్రేమయందు వేరుపారి స్థిరపడిన సంఘం. జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలుసుకొన్న సంఘం. ఆత్మ కలిగించే ఐక్యమును కాపాడుకొన్నది. అన్నిటిలో శ్రేష్టమానది ప్రేమ. ప్రేమ జ్వాలను వెలిగించును. వేషధారణ ప్రేమ కానేకాదు, నిజమైన ప్రేమ. నిజమైన ప్రేమ మరణమంత బలవంతమైనది (పరమ 8:6). సంఘం కూడా మరణం మట్టుకు ప్రభువును ప్రేమించాలి. ఒకప్పుడు ప్రేమించినది గాని నేటి పరిస్థితి చూస్తే ప్రేమహీనత

ఏర్పడింది. కారణం ఏమిటి? తనకు కలిగిన ఆధిక్యతను బట్టి గర్వించడం వల్ల, తన స్వనీతి వల్ల, ఏకమనస్సు లేకపోవటం వల్ల నెమ్మదిగా ప్రేమపోయింది. ఇది కేవలం ఎఫెసు సంగతి మాత్రమే కాదు. నేటి సార్వత్రిక సంఘం పరిస్థితికూడా యిదే. మొదటి ప్రేమపోయింది. అంటే క్రియా పూర్వకమైన ప్రేమ పోయి – మాటతోను, నాలుకతోను ప్రేమించటం నేర్చుకున్నారు (1 యోహాను 3:18). వీరి ప్రార్థన, ప్రవర్తన, మాటలు అన్నీ పైపైన తియ్యటిపూతలా ఉంటాయ్. గాని ఆచరణలో మాత్రం అకటావికటమే.

ఉదా:– ఒక యౌనవస్తుడు ఒక యౌవనురాలికి ప్రేమ లేఖ రాశాడు. ఆ ఉత్తరంలో ఆమె అందాన్ని వర్ణిస్తూ వ్రాశాడు. ముగింపులో ప్రేయసీ, నీవు నా ప్రాణము. నీవు లేకపోతే నేను చచ్చిపోతాను. నీ కోసం ఏం చేయమన్నా చేస్తాను. సముద్రంలో దూకమన్నా దూకుతాను. తల్లి దండ్రులను కాదంటాను. రక్తము ఒలికించమంటే ఒలికి స్తాను అంటూ ఇలా ఇంకేమేమో రాశాడంట. ఆ అమ్మాయి ఆ ఉత్తరం చదువుకొని ఈ రోజు రాత్రి సరిగ్గా 11 గంటలకు పలానా రోడ్డులో ఉన్న చెట్టు దగ్గరకి రావాలి కనిపెడతాను అని తిరిగి జవాబు రాసిందంట. తీరా 11 గంటలకు వెళ్ళి కనిపెడితే 11 లేదు, 12 లేదు ఒంటిగంట దాకా చూసిందంట. కొద్దిగా చినుకు గాలిగా ఉందంట. ఆమె తడిసి ముద్దయి పోయింది. శోకంతో ఇంటికి వెళ్ళిపోయింది. తీవ్రంగా ఆలోచించిందంట. ఏమిటి, కొండలెక్కుతాను, సముద్రంలో దూకుతాను, రక్తం కారుస్తాను, అమ్మానాన్నలను తంతాను అన్న పెద్దమనిషి రాలేదేమిటని ఆలోచించి, తెల్లవారి అతను కనిపిస్తే రాత్రి ఒంటిగంట వరకు మీ కోసం కనిపెట్టాను రాలేదేమిటి అని అడిగితే, వర్షం గురించి రాలేదని అన్నాడంట. వెంటనే ఆమె అతన్ని చీవాట్లు పెట్టి, నీది ప్రేమకాదు, నన్ను మోసం చెయ్యాలని ప్రయత్నించావు అని గుడ్‌బై చెప్పేసిందంట. నిజమే కదా! నేడు విశ్వాసులు అనేకులు ఇలానే ఉన్నారు. లోకంలో ఉన్న శరీరాశ, నేత్రాశ, జీవపుడంబాలను (1యోహాను 2:16) ప్రభువును ప్రేమించటంలో అపజయం పాలయ్యారని తప్పును మోపుతున్నారు.

ప్రేమ ఎలా కోల్పోయారు? "తెల్లవారగానే కనబడు మేఘము ఎగిరిపోవునట్లును, ప్రాతఃకాలమున పడు మంచు ఆరిపోవునట్లును మీ భక్తి (ప్రేమ) నిలువకపోవును" (హోషేయ 6:4, 2తిమోతి 4:10). అట్లే సంఘాలు కూడా ప్రేమలో దిగజారి, పక్షవాతం వచ్చిన రోగిలా చచ్చుబడి పోయాయి. మొదటి దినాలలో సంఘాలు ఏకాంతంగా దేవునితో ప్రార్థనలో, సహవాసంలో గడుపుతూ ప్రభువు ప్రేమను తలపోస్తూ ఆయన వాక్యాన్ని ధ్యానిస్తూ దాని మాధుర్యాన్ని అనుభవించాయి. ప్రియ సంఘమా, నీవు ఆత్మీయంగా ఇలాగే దిగజారిపోయావేమో? అయితే పరమవైద్యుడైన ప్రభువు దగ్గర దీనికి విరుగుడు ఉంది. ప్రభువు సహాయము చేయగలవాడుగా ఉన్నాడు. నన్ను వెదకువారు నన్ను కనుగొంటారు. ఆయన వారి ప్రార్థనాలకించెను. వారి విమోచకుని దీవెనలు మెండుగ కలుగుతాయి. వారు ప్రేమలో దిగజారినా తిరిగి లేస్తారు

ప్రభువును ప్రేమించే మనస్సు దయచేయమని అడ గాలి. అంధకారంలో ఉన్న ప్రజలకొరకైన ప్రేమను దయచేయుమని ప్రార్థించాలి. తొలిప్రేమను కోల్పోయి ఆడంబరంగా సేవచేయటం చాలా కష్టం. ప్రేమ – పరిచర్య రెండు కలసి ప్రయాణం చేయాలి. ఈ రెండు సమాం తరంగా సాగిపోతున్న రెండు రైలు పట్టాల్లాంటివి. విశ్వాసి నడక గురించి ఎఫెసు సంఘంలో మంచి విషయా లున్నాయిగాని ప్రేమలేదు. ప్రభువు కొరకైన ప్రేమ లేకపోతే ప్రభువు మనల్ని వాడుకోలేదు. ఆలాంటి జీవితం నిష్ప్ర యోజనం. మన మొదటి ప్రేమను ఆయన కోరుకుంటు న్నాడు. యెహోవా యిలాగు సెలవిచ్చుచున్నాడు – " నీవు అరణ్యములోను, విత్తనములు వేయదగని దేశములోను నన్ను వెంబడించుచూ నీ యౌవనకాలములో నీవు చూపిన అనురాగమును నీ వైవాహిక ప్రేమను నేను జ్ఞాపకము చేసికొనుచున్నాను" (యిర్మీయా 2:2).

## బోధ

"గనుక నీవు ఏస్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారు మనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము (2:5). ఇది సంఘానికి, ప్రతి విశ్వాసికి గొప్ప అవకాశం. ఈ తరుణాన్ని సద్వినియోగం చేసుకోవటం గొప్పభాగ్యం. చల్లారిపోయాం, ఉజ్జీవం లేదు. ప్రేమలేదు అని మనల్ని మనం నిందించుకుంటూ నిరాశతో కూర్చుంటే లాభంలేదు. కావున "నీ ప్రజలు నీయందు సంతోషించునట్లు నీవు మరలా మమ్మును బ్రతికించవా?" (కీర్తన 86:6) అని పశ్చాత్తాపపడి, ప్రార్థించి, మారుమనస్సు పొందాలి. "లేకపోతే మ్రోగెడు కంచును, గణగణలాడు తాణమునై యుందును" (1 కొరింథి 13:1) అట్లుచేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి, లేని యెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటునుండి తీసివేతును.

ఇవి ఎంతో కఠినమైన మాటలు. దీపాలు వెలుగు నివ్వాలి. వెలుగు ప్రేమకు, ఉజ్జీవానికి, సాక్ష్యానికి గుర్తు. గనుక తిరిగి మన దీపాలు వెలిగించుకోవాలి." మీ దీపములు వెలుగుచుండనియ్యుడి" (లూకా 12:35) ఆ వెలిగించిన దీపం కాస్తా మంచం క్రింద, కుంచం క్రింద పెట్టకుండా లోపలికి వచ్చేవారికి వెలుగు యివ్వటానికి దాన్ని దీపస్తంభం మీదనే పెట్టాలి (లూకా 8:16). కావున జీవించాలంటే తిరిగి మారు మనస్సు పొందాలి. లేకపోతే దీపస్తంభం దాని చోటనుండి తీసివేయబడును. " యెహోవానైన నేను మాట ఇచ్చియున్నాను. అది జరుగును, నేనే నెరవేర్చెదను. నేను వెనుక తీయను, కనికరింపను, సంతాపపడను, నీ ప్రవర్తనను బట్టియు, నీ క్రియలను బట్టియు నీకు శిక్ష విధింపబడును. ఇదే యెహోవా వాక్కు" ?( యెహె 24:14). ఇది ఎంత విచారం. ఒకప్పుడు వెలుగుగా నుండినవారు ప్రభువును ప్రాణప్రదంగా ప్రేమించినవారు – యిప్పుడు చీకటిలో చీకటిగా మారిపోవటం, సువార్త ప్రకాశాన్ని కలిగి ఉండకపోవటం. కడకు తామే కనబడక పోవటం విచారం. వెలిగించబడి, ఆరిపోయిన ప్రతి విశ్వాసికి యింకా అవకాశం ఉంది.

అక్షరార్ధంగా ఎఫెసు నామరూపాలు లేకుండా పోయింది. ప్రస్తుతం చుట్టుప్రక్కల కొన్ని మైళ్ళ వరకు సంఘం లేకుండా నాశనమై పోయింది. గుర్తించటానికి వీల్లేనంతగా అయిపోయిందని చరిత్ర చెప్తుంది. కొన్ని అవశేషాలు, పూరిపాకలు మాత్రమే మిగిలి ఉన్నాయి. అప్పటి వైభవం, మేడలు,నాటకశాలలు, పూర్తిగా ధ్వంసమై పోవడం చదువగా, చూడగా,దీపస్తంభం తీసివేయబడినట్టు గానే ఉంది. మన జీవితాలు మనం గమనించుకొని సరిచేసుకోటాన్కి ఇదే సమయం. సార్వత్రిక సంఘమా, నిర్జీవ స్థితినుంచి మేల్కో. మొదటి ప్రేమ, ఉజ్జీవాలను తిరిగి పొందండి.

## కృతజ్ఞత

అయితే ఈ యొకటి నీలో ఉన్నది.నీకొలాయితుల క్రియలు నీవు ద్వేషించుచున్నావు నేను కూడా వీటిని ద్వేషించుచున్నాను (6 వ). ఈ నీకొలాయితులు ఎవరు? వీరికి మూలపురుషుడు అంతియొకయవాడగు నీకొలాసు అని అపొస్తలుల కార్యములు 6:5 లో చదువుతాం. అతడు యూదుల మత ప్రవిష్ఠుడు. యితడు మొదట్లో క్రైస్తవ సిద్ధాంతాల్ని అనుసరిస్తూ పరిచారకునిగా చేసాడు. "నీకొలా" అను మాటకు అర్థము – ప్రజల మీద జయ మొందువాడు అని. ఈ గ్రీకుభాషలోని రెండు పదాల కలయిక. నెకో అనగా జయమొందుటకు అని, లాస్ అనగా ప్రజలు అని అర్థము.అయితే క్రమేణా మతభ్రష్టుడై సంఘాల్ని తన దుర్బోధలతో చెడగొట్టటం ప్రారంభించాడు. ఈ పేరు గల వాడు బైబిలులో యితడొక్కడే ఉన్న కారణాన నీకొలా యితులు అనువారు ఇతని శిష్యులై ఉండొచ్చునని పండితుల ఖచ్చితాభిప్రాయం. ముందు ప్రస్తావించబడి నట్టుగా పౌలు తన మిషనెరీ ప్రయాణంలో మిలేతుకు వచ్చి ఎఫెసు పెద్దలను పిలువనంపి ప్రవచన రీతిగా " మీలో నుండి క్రూరమైన తోడేళ్ళు బయలుదేరుదురు వారు మందను కనికరింపరని" చెప్పిన వారు వీరే. ఉదా:– పాపాన్ని గురించి బోధించాలంటే ముందు నీవు పాపం చేయాల్సి ఉంది అని ఈ గుంపువారి

బోధ. ఎఫెసు వారు ఇలాంటి తప్పుడు బోధలను ద్వేషించారు అని ప్రభువు చెప్పుచున్నాడు.

మరో విశేషమేమంటే, పరిసయ్యులు యెరూషలేము లోని ప్రజల్ని పాలించారు (మత్తయి 23:13-15). పేతురు దినాల్లో కూడా సంఘాన్ని కొందరు స్వార్థపరులు తమ స్వార్థంకోసం పాలించారు. తమ మెప్పు కోసం కొందరు సంఘాన్ని పరిపాలించటం ప్రభువు కోరటం లేదు. ఆయన సంఘానికి కొన్ని వరాలు ఇచ్చాడు. కొందరిని కాపరులుగా, మరికొందరిని ఉపదేశకులుగా నియమించాడు. ఎందుకని యిలా చేసాడు ప్రభువు?"మనమందరము విశ్వాస విషయ ములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయంలోను, ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు ఆయన ఈలాగు నియమించెను" (ఎఫెసీ4:11-12) గనుక సంఘాన్ని ఒకరే అజమాయిషీ చేయటం అనేది దేవుని చట్టానికి పూర్తిగా విరుద్ధం. ఈ విషయంలో ఎఫెసువారు వాక్యాన్ని అవలంభించారు. గనుక ప్రభువు మెచ్చుకున్నాడు. మీ సంఘాలలోని కార్యక్రమాల్ని ఈ వాక్యంతో పోల్చిచూడండి. ఇదెంతో ఆశీర్వాదకరం

## వాగ్దానం

జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును (7వ). జయించేవారికి ఈ వాగ్దానము కనబడుతోంది.పరదైసు అనే పదం క్రొత్త నిబంధనలో 3 సార్లు కనిపిస్తోంది (లూకా 23:43,2 కొరింధీ 12:4, ప్రకటన 2:7) పరదైసు అనుమాటకు "వనము", "ఉద్యానవనము", " శృంగారవనము" అనే అర్థాలున్నాయి. ఈ పదం మొదట ఏదేను వనానికి వాడబడుతూ, రానురాను పరలోకానికి అలంకారంగా వాడబడింది.సిలువ మీద దొంగ సరాసరి పరదైసుకు వెళ్ళాడు (లూకా 23:43). పౌలుకూడా పరదైసుకు వెళ్ళాడు (2 కొరింధీ 12:4).

ప్రభువైన యేసుక్రీస్తు నందు తిరిగి జన్మించిన విశ్వాసు లందరికి సంబంధించిన వాగ్దానమది.జీవ వృక్షఫలాల్ని భుజించే ధన్యత ఒక్క శ్రేష్టమైన వర్గానికి మాత్రమే చెందినది కాదు. ఏదేను వనములోని (పరదైసు) జీవవృక్ష ఫలములు భుజించే అధికారం పోగొట్టుకున్నాడు-ఆదాము. ఓడిపో యాడు గనుక అవకాశం పోయింది. అయితే మనం జయిం చుట ద్వారా దానిని అనుభవించ గలం. ఇది వ్యక్తిగతమైన వాగ్దానం. ఆనాటి ఎఫెసువారికి మాత్రమేగాక అన్ని తరాల్లోని విశ్వాసులకు వ్యక్తిగతంగా సంబంధించినది. "క్రీస్తుయేసు మరణమును నిరర్ధకము చేసి జీవమును అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమోతి 1:10). గనుక యేసుక్రీస్తు ద్వారా ఈ భాగ్యము లభించెను. జీవవృక్షఫలమును తినుట (ప్రకటన 22:2) నిత్యము జీవించే విషయానికి సాదృశ్యముగా ఉంది. నిత్యజీవము సమృద్ధిగా యివ్వడానికే ప్రభువు వచ్చెను (యోహాను 10:10)

## ముగింపులో హెచ్చరికలు

ప్రియ సంఘమా! విశ్వాసులారా! చల్లారిపోయిన ప్రేమను ఉజ్జీవాన్ని, సాక్ష్యాన్ని తిరిగి పొందండి. మిమ్మల్ని మీరు పరీ క్షించుకొని, పశ్చాత్తాపపడుతూ, కన్నీరు విడుచుచు ప్రార్ధించండి (యోవేలు 2:12). ఆయన కరుణా వాత్సల్య ములు గలవారు, శాంతమూర్తియు, అత్యంత కృప గలవాడు. దీపస్తంభమును తీసివేయాలని నిశ్చయించు కొన్న ఆయన కీడును చేయక పశ్చాత్తాపపడును. మీ వస్త్రాల్ని గాక మీ హృదయాల్ని చింపు కొని ఆయన తట్టు తిరగండి. మారు మనస్సు పొందండి. కోల్పోయిన మొదటి ప్రేమ, ఉజ్జీవాన్ని తిరిగి దయచేస్తాడు. ఆయన దయచేయడని ఎవరు చెప్ప గలరు? పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందితే సరి! లేని యెడల నష్టమే, కష్టమే, అపాయమే కాచుకొనియున్నది. తప్పించు వాడెవడును లేకపోవును. ఈ సందేశాన్ని నీకు నీవుగా అన్వయించుకొని ఆశీర్వాదం పొందుము. ప్రభుని స్తుతించుము.

Read Our Internet Edition @
www.holinessmagazine.com



# సమాజములోని స్త్రీ లక్షణములు

శ్రీమతి కమలా సామ్రాట్

పరిశుద్ధత మాసపత్రిక చదువుతున్న మీ అందరికి నా హృదయపూర్వక వందనములు స్త్రీలారా గుణవతియైన స్త్రీ అగుట మన హృదయ వాంఛ యని నేనెరుగుదును దేవుని సంతోష పెట్టుట మరియు క్రీస్తును సంపాదించుకొనుట మన అంతిమ ఆశయమయ్యుంటే ఈ దైవ లక్షణములు మనకు అత్యవసరములు కాని మనము బైబిల్‌లో ధ్యానించబోయే అనేకమంది స్త్రీలు వారి జీవితములను ఈ సద్గుణములతో ఆరంభించలేదు వివిధమైన పరీక్షలు శోధనల నడుమన దీర్ఘకాల వ్యవధిలో ఈ గుణ సౌంద ర్యము వారిలో ఏర్పడెను. వారి జీవితము క్రమ క్రమాభివృద్ధి నొందినదిగా మనము చూస్తాము దేవునికి తమను తాము సమర్పించు కొనుట, విధేయత కలిగియుండుట, ఇతరులను తమ కంటే శ్రేష్టులుగా ఎంచుకొనుట దేవుని దృష్టిలో తమను తాము దృష్టించ కొనుట వంటివి వీరిలో చూస్తాము వ్యక్తిగతమైన త్యాగము ద్వారా అనేకమంది బైబిల్ స్త్రీలు దేవుని కార్యములకు తమను తాము అప్పగించుకొనిరి. ఇతరులైతే తప్పిపోయిరి. మరికొందరైతే ప్రయత్నించుటకు నిరాకరించిరి. వారి విజయములు లేక ఓటములు మనము ధ్యానిస్తుండగా మన యెదుట ఒక నిర్ణయా వస్తను మనము చూస్తాము విజయము నొందుటకు వారిని వెంబడిస్తామా లేక ఓడిపోవుటకు వేరొకరిని వెంబడిస్తామా?

బైబిల్‌లో ఉన్న స్త్రీల ఫలములు లేక లోపములు పరీక్షింపక ముందు మనల్ని మనము పరీక్షించుకొనుటకై మరియు సవాలు చేసికొనుటకై ఈ ప్రశ్నలు మన ముందర పెట్టబడుచున్నవి. ఈ విధముగా మన బలహీనతలు ఏమిటి? మనలో ప్రతికూలమైన స్పందనను ప్రేరేపించుటకు కూడా ఇవి సహాయపడును అంతేకాక మనలో ఈ గుణమలు మొలకెత్తుటకు దేవుని సహాయం ఆశించునట్లు అవి మనల్ని చేస్తాయి. మనము ధ్యానించబోయే ప్రతి బైబిల్ స్త్రీ ఆమె పరిస్థితులకు అనుకూలముగానైనా లేక ప్రతికూలముగానైనా ప్రతిస్పంధించినట్లు చూస్తాము. ఇదే ప్రశ్నలతో ప్రతి ఒక్కరు కూడా పెనుగులాడిరని మనము గమనిస్తాము. ఈ పోరాటములో కొందరు ఓడిపోగా మరికొందరు దేవునికి లోబడుట ద్వారా గొప్ప విజయమును సంపాదించుకొనిరి. ఈ వృత్తాంత ములు మీరు చదువుచుండగా మీరు ఎంతో సంపాదించుకున్న ఇతర స్త్రీలను పోలి గుణవంతులు కాగలుగుటకు తీర్మానము మన హృదయ ములో ఏర్పడుతుందనే ప్రార్ధన.

ఇతరుల పట్ల అనుకూలమైన ప్రభావము నేను కలిగి యున్నానా మనము చదివిన భాగములో క్లిష్ట పరిస్థితులలో తమను తాము కనుగొనిన వివిధమైన స్త్రీలను గూర్చి చూస్తాము. వారి ప్రతి స్పందనను బట్టి ఈ స్త్రీలు మనలను సవాలు చేయుచున్నారో లేక వారి దుష్టత్వము వలన మనల్ని దూరము చేసికొనుచున్నారో చూడగలము ఒక విషయము మాత్రము ఖచ్చితంగా చెప్పవచ్చును వారి జీవితములు మనల్ని ప్రభావితముగా చేయును. స్త్రీలలో ఒక ప్రత్యేక లక్షణము కన్పిస్తుంది అదేమనగా ప్రభావితులను చేయుట, అయితే ఆమె మంచి నడవడికతో తన భర్తను కుటుంబ మును,పిల్లలను,బంధుమిత్రాదులను ప్రభావితము చేయవలసి యున్నది. ఇలా ప్రభావితము చేయుట దేవుడు స్త్రీకి ఇచ్చిన తలాంతు బైబిల్ గ్రంథములో ఆయా గొప్ప దైవజనులు. భక్తిపరులైన స్త్రీలచేత ప్రభావితులైనట్లు చూడగలము. తమ భార్య కావచ్చును, లేక తల్లి లేక అక్క కావచ్చును ఏది ఏమైనా ఒక మనుష్యుడు గొప్పవాడగుటలో స్త్రీ తోడ్పడుతుంది. అయితే ఒక దుష్టమైన లేక ప్రతికూలమైన ప్రభావము ఒకని హృదయమందు కలిగినప్పుడు పరిస్థితులు బహు భయంకరముగా వుంటూయి.

మనము యెడతెగక మనుష్యులను మంచికి లేక చెడుకి ప్రభావితులనుగా చేస్తాము మనము ఎటుకాకుండా ఉండుట సాధ్యపడదు. మనము బ్రదికి యున్నామంటే మనలో కదలిక తప్పక యుంటుంది మంచికి లేక చెడుకి ప్రభావితము చేయుట విషయములో స్త్రీలు అఖండమైన శక్తి కలిగి యుంటారు, ఒక భార్య ఆమె భర్తపై అమితమైన ప్రభావము కలిగి యుంటుంది. తనను మంచి మార్గము వైపున కైనను చెడుమార్గము వైపునకైనను త్రిప్పగలదు. ఆమె తనను ప్రోత్సహించగలదు లేక నిరుత్సాహ పరచగలదు కాబట్టి దైవ చిత్తానుసారమైన రీతిలో ఈ వరమును అందరికి మేలు కలుగునట్టు ప్రయోగపరచాలి.



# ఇతర మతగ్రంథాలను భారతీయ మతగ్రంథాలు అంగీకరిస్తాయా?

రెవ.డా॥ కె.జోసఫ్

**అంగీకరిస్తాయనుటకు నిదర్శన వాక్యాలు**

అనేక వేదములచే తెలియబడువాడను నేనే
వేదాంత ప్రవర్తకుడను నేనే. వేద వేద్యుడను నేనే
నాకు పాపపుణ్యములు లేవు నాకు నాశనము లేదు
నాకు జన్మము, దేహము, ఇంద్రియములు, బుద్ధి లేవు

**కైవల్యోపనిషత్తు : 22**

తేనేటీగ రకరకాల పువ్వుల నుండి మకరందమును స్వీక రించినట్లు జ్ఞానవంతుడు, పలురకాల మత లేఖన ముల సారములను అంగీకరించి, అన్ని మతాలలోనున్న మంచిని చూస్తాడు. **శ్రీమద్భాగవతం 11:3**

నిన్ను నీవు విశాలపరచుకో! స్వేచ్ఛా స్థలమును కలిగించుకో! తల్లిగర్భము నుండి బయటకు వచ్చిన క్రొత్త శిశువు సరిహద్దులు విడిచి విశాల స్థలములో అడుగు పెట్టినట్లు, అన్ని సరిహద్దు బంధకాల నుండి బయటకు రమ్ము. నలువైపుల మార్గాలలో మసలుటకు స్వేచ్ఛాభావము కలిగియుండుము. **అథర్వవేదము 6:121:4**

బలవంతుడా! నన్ను బలవంతునిగా చేయుము. అందరూ నన్ను స్నేహ దృష్టితో చూచుదురు గాక! నేను కూడా అందర్నీ స్నేహితులుగా చూడాలని కోరు చున్నాను. మేమందరము ఒకరినొకరము స్నేహ దృష్టితో చూచు కొందుము గాక! **యజర్వేదం 36:18**

ఎవడు సమస్త ప్రాణులను తన ఆత్మయందే చూచునో, అట్లే సమస్త ప్రాణులందరును తన ఆత్మనే గాంచునో, అట్టివాడు (సర్వాత్మ దర్శనము వలన) ఎవరిని ద్వేషింపడు.

**ఈశావాస్యోపనిషల్ : 6వ శ్లోకం**

ఇంద్ర మిత్రం వరుణమగ్ని మాహు
రథో దివ్వః స సుపర్ణో గరుత్మాన్
ఏకం సద్ విప్రా బహుధా పద
స్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః

మేధావులు ఒక్కడైన వానిని (దేవుని) ఇంద్రుడు, మిత్రుడు, వరుణుడు, అగ్ని అంటారు. అతడే స్వర్గమందున్న వాడు. ఘనమైన రెక్కలుగల గరుత్మంతుడు. ఆయనే వేగవంతుడు, దివ్యరూపుడు. ఆ ఒక్కనినే పండితులు అగ్నియని, యముడని, మాతరిశ్వాన్ అని, పలురకాల బిరుదులతో పిలుస్తారు **ఋగ్వేదము 1:164:46**

ఏకో దేవః సర్వభూతేషుగూఢః
సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా॥
కర్మాధ్యక్షః సర్వభూతాధి వాసః
సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ॥


ఒకే దేవుడు అన్ని జీవులలో దాగియున్నాడు. అంతటా వ్యాపించియున్నాడు. అన్ని జీవులకు అంత రాత్మ, అన్ని కర్మలకు పర్యవేక్షకుడు. సకల ప్రాణులకు నివాస స్థానము (అన్నిటికి) సాక్షి. పరిశుద్ధుడు. ప్రకృతి గుణాలు లేని ఏకైక (దేవుడు) **శ్వేతాశ్వతరోపనిషత్తు 6:11**

యథేమాం వాచం కళ్యాణీ మావదాని జనేభ్యః
బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ
చస్వాయ చారణాయ॥

ఎట్లు నేను మనుష్యులందరి కొరకు, ఈ సంసార సుఖమును, ముక్తి సుఖమును ఇచ్చునట్టి నా వాక్యమును ఉపదేశించుచున్నానో, అట్లే మీరును చేయవలెను. బ్రాజహ్మణ, క్షత్రియుల కొరకును, వైశ్యుల కొరకును, శూద్రుల కొరకును, వారి భృత్యుల కొరకును, స్త్రీల కొరకును, మానవ మాత్రులందరి కొరకును వేదమును ప్రకాశపరచితిని. **యజుర్వేదము 26:2**

ఓ అర్జునా! ఎవరే ప్రకారముగ నన్ను సేవింతురో వారి నా ప్రకారముగానే నే ననుగ్రహింతును. మనుజులు సర్వవిధముల నా మార్గమునే అనుసరించు చున్నారు.

**భగవద్గీత 4:11**




# సొదొమ-గొమొఱ్ఱా పట్టణములు

పరిశుద్ధత పాఠకులకు క్రీస్తునామమున శుభాభి వందనములు. ఈ సంచికలో సొదొమ-గొమొఱ్ఱా పట్టణములను గూర్చి తెలుసుకుంటున్నాము.

అబ్రాము కనానులో నివసించెను. లోతు ఆ మైదాన మందున్న పట్టణముల ప్రదేశములలో కాపురముండి సొదొమ దగ్గర తన గుడారము వేసికొనెను. సొదొమ మనుష్యులు దుష్టులును, యెహోవా దృష్టికి పాపులునై యుండిరి. ఆదికాండము 13:12,13.

దిగువ మైదానాలలో రెండు పట్టణాలు ఉన్నాయి. అవి సొదొమ గొమొఱ్ఱాలు. ఈ పట్టణాలలో ప్రజలు బహు దుర్మార్గులు. ఇక్కడ నివసించే ప్రజలకు దేవుణ్ణి తెలుసుకోవాలనే ఆసక్తిగానీ, ఆయన వారి నుండి ఏమి కోరుతున్నాడో తెలుసుకుందామనే ఉత్సాహంగానీ లేవు. వారెప్పుడు తమ గురించే ఆలోచిస్తూ ఉంటారు. లోతు ఈ విషయం గూర్చి ముందే దేవుణ్ణి అడిగితే ఆయన లోతు ఈ పట్టణాలను గూర్చి తెలియజేసేవాడు. కాని లోతు తనకు మంచిదిగా తోచిన దానిని ఎన్నుకున్నాడు. అలా చేయడంలో దేవుని నుండి తొలగి విషాదకరమైన అడుగువేశాడు. ఎంతో దుర్మార్గత ఉన్న అపాయకరమైన ప్రదేశంలోకి అడుగుపెట్టాడు.

లోతు ఎంపిక అతని స్వార్ధంపై ఆధారపడి ఉంది. అబ్రాహాము సర్వోన్నతుడైన దేవుడికి లోబడ్డాడు. ఎందుకంటే అతడు దేవుని వాగ్దానాలను నమ్మాడు.

మరియు యెహోవా సొదొమ గొమొఱ్ఱాలను గూర్చిన మొర గొప్పది కనుకను వాటి పాపము బహు భారమైనది. గనుకను నేను దిగిపోయి నా యొద్దకు వచ్చిన ఆ మొర చొప్పుననే వారు సంపూర్ణముగా చేసిరో లేదో చూచెదను. నేను తెలిసికొందుననెను. ఆదికాండము18:20,21.

అప్పటికి లోకంలో ఎంతోమంది జీవిస్తున్నప్పటికి. దేవుడు సొదొమ గొమొఱ్ఱాలలో ప్రజలు చేస్తున్న ప్రతి పనిని చూశాడు. వారు చెప్పే మాటలన్నీ విన్నాడు.

ఈ రెండు పట్టణాలలో దుర్మార్గత గూర్చి ఎంతో కాలంగా లోతు వెళ్ళకముందు నుండే దేవుడు అసంతృప్తితో ఉన్నాడు. అక్కడి ప్రజలపట్ల దేవుడు ఎంతో కాలం సహనం వహించాడు. కాని ఇప్పుడు వాని పాపాలను శిక్షించాలని నిర్ణయం తీసుకున్నాడు. వారు  దేవుని తీర్పును తప్పించుకోలేరు.

నోవహు కాలంలో కూడ దేవుడు ఎంతో సహనంతో ప్రజలలో మార్పుకొరకై ఎంతోకాలం వేచియున్నాడు మీకు గుర్తుందా ప్రజలు పశ్చాత్తాపపడడానికి దేవుడు ఇచ్చిన సమయం ముగిసింది. దేవునికి లోబడని వాడోవడూ శిక్షనుండి తప్పించుకోలేదు.

దేవుడు పాపం జరిగిన వెంటనే శిక్షింపడు. కనుక దేవుడు పాపాన్ని చూసి, చూడనట్టుగా ఉన్నాడనిపిస్తుంది. కాని చివరిగా ఆయన అన్ని పాపాలనూ శిక్షిస్తాడు. ఎవరూ మన సర్వశక్తిమంతుడైన దేవుని నుండి తప్పించుకోలేరు. ఆయన ప్రతి వ్యక్తినీ చూస్తున్నాడు.

ఆ సాయంకాలమందు ఆ ఇద్దరు దేవదూతలు సొదొమ చేరునప్పటికి  లోతు సొదొమ గవిని యొద్ద కూర్చుండి యుండెను. లోతు వారిని చూచి వారిని ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారమును చేసి నా ప్రభువులారా దయచేసి మీ దాసుని ఇంటికి వచ్చి రాత్రి వెళ్ళబుచ్చి కాళ్ళు కడుగుకొనుడి. మీరు పెందలకడ లేచి మీ త్రోవను వెళ్ళవచ్చు

ననెను. అందుకు వారు అలాగు కాదు నడి వీధిలో రాత్రి వెళ్ళబుచ్చెదమని చెప్పిరి. అయిననూ అతడు మిక్కిలి బలవంతము చేసినప్పుడు వారు అతని తట్టు తిరిగి అతని యింట ప్రవేశించిరి. అతడు వారికి విందు చేసి పొంగని రొట్టెలు కాల్చగా వారు భోజనము చేసిరి. ఆదికాండము 10:1-3. లోతు ఎక్కడ ఉన్నాడు. ఇంతకుముందు లోతు పట్టణం దగ్గరలో నివసించే వాడు. ఇప్పుడు పట్టణం మధ్యలోకి మకాం మార్చాడు. అతడు దుర్మార్గులైన వారితో కలసి నివసిస్తున్నాడు. అతని వద్దకు వచ్చిన అతిధులెవరు? వారు ఎందుకు వచ్చారు? వారు సాతానుని అనుసరించకుండా ఉన్న ఇద్దరు దేవదూతలు, దేవుడు వారిని ఒక ప్రత్యేక కార్యం నిమిత్తం సొదొమకు పంపాడు. జరగబోయే విపత్తును గూర్చి లోతునూ, అతని కుటుంబీ కులనూ హెచ్చరించడానికి వారు అక్కడికి వచ్చారు. సొదొమ గొమొఱ్ఱా ప్రజలతో కలసి జీవిస్తున్నప్పటికీ లోతు తనపై విశ్వాసముంచాడని దేవునికి తెలుసు. దేవునికి అన్ని విషయాలు తెలుసు. సొదొమలో పాపం గురించి బైబిల్ మనకు ఎంతో తెలియజేస్తున్నది.

నీ చెల్లెలైన సొదొమ చేసిన దోషమేదనగా, దానికిని దాని కుమార్తెలకును కలిగిన గర్వమును ఆహార సమృద్ధియు నిర్విచారమైన సుఖస్థితియుననునదియే. అది దీనులకును దరిద్రులకును,సహాయము చేయకుండెను. వారు అహం కరించి నా దృష్టికి హేయక్రియలు చేసిరి గనుక నేను దానిని చూచి వారిని వెళ్ళగొట్టితిని యెహెజ్కేలు 16:49,50

వీరు గర్విష్టుల.తమకు కావలసిన దానికన్నా అధికంగా తిన్నారు.ఇతరుల అవసరాలను గూర్చి వీరు పట్టించుకోరు.

వారు పండుకొనక ముందు ఆ పట్టణస్థులు.అనగా సొదొమ మనుష్యులు. బాలురును, వృద్ధులును, ప్రజలం దరును నలుదిక్కులనుండి కూడి వచ్చు ఈ ఇల్లు చుట్టవేసి లోతును పిలిచి ఈ రాత్రి నీ యొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ? మేము వారిని కూడునట్లు, మాయొద్దకు వారిని వెలుపలికి తీసుకొని రమ్మని అతనితో చెప్పగా లోతు వెలుపల ద్వారము నొద్దనున్న వారిదగ్గరకు వెళ్ళి తన వెనుక తలుపు మూసి అన్నలారా ఇంత పాతకము కట్టుకొనకుడి. ఆదికాండము 19:4-7 ఈ కధనం భయంకరంగా ఉంది. కాని దీనిని మనం చదవాలని దేవుడు బైబిలులో ఉంచాడు. ఒక్కసారిగా ఆలోచ్చిదాం ! ఈ రోజుల్లో ప్రజలు సొదొమలోని ప్రజలకంటే ఏమన్నా ఉన్నంతగా ఉన్నారా ?

పురుషుడికీ, అతడు వివాహం చేసుకున్న అతని భార్యకు మధ్య మాత్రమే శారీరక సంబంధం ఉండాలనీ ఆ సంబంధం ద్వారా మాత్రమే పిల్లలు కలగాలన్నదీ దేవుని ఏకైక ఉద్దేశ్యం. ఈ ప్రజలు దేవునికి భయపడలేదు. వారు తమను తాము తృప్తి పరచుకోవడంలో నిమగ్నమైనారు. ఈ రోజుల్లో మనం చూస్తున్నట్టే ఆ రోజుల్లో వారికి తమ శరీరాలపై అదుపు లేదు. తమ జీవితాలలో దేవుని ఉద్దేశాన్ని స్త్రీ పురుషులు తిరస్కరించారు. కాబట్టి నేడు ప్రపంచంలో అతి భయంకరమైన వ్యాధి రాజ్యమేలుతున్నది.

లోతు ఎంపికచేసుకున్న శ్రేష్టమైన భూమి ఇప్పుడు వేరే రకంగా కనిపిస్తుంది. అవును కదా! దేవుడు తన దూతలను పంపించకపోతే లోతు కుమార్తెలు ఎంత దుస్థితికి గురి అయ్యేవారో! కాని లోతు దేవునిలో విశ్వాసముంచాడని బైబిలు చెబుతున్నది. అందుకనే దేవుడు లోతును రక్షించాడు.

అయితే ఆ మనుష్యులు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమయొద్దకు తీసుకొని తలుపువేసిరి. అప్పుడు వారు పిన్నలు మొదలుకొని పెద్దలవరకు ఆ ఇంటి ద్వారము దగ్గరనున్న వారికి కనుమబ్బు కలుగజేయగ వారు ద్వారము కనుగొనలేక విసికిరి. అప్పుడు ఆ మనుష్యులు లోతుతో- ఇక్కడ నీకు మరియెవ్వరున్నారు? నీ అల్లుని, నీ కుమారులను నీ కుమార్తెలను ఈ ఊరిలో నీకు కలిగిన వారినందరిని వెలుపలికి తీసుకొనిరమ్ము, మేము ఈ చోటును నాశనము చేయవచ్చితిమి. వారిని గూర్చిన మొర యెహోవా సన్నిధిలో గొప్పదాయెను కనుక దానిని నాశనము చేయుటకు యెహోవా మమ్మును పంపెనని చెప్పగా లోతు బటకి వెళ్ళి తన కుమార్తెలను పెండ్లాడనైయున్న తన అల్లుళ్ళతో మాటలాడి- లెండి ఈ చోటును విడిచిపెట్టి రండి. యెహోవా ఈ పట్టణము నాశనము చేయబోవుచున్నాడని చెప్పెను. అయితే అతడు తన అలుళ్ళు దృష్టికి ఎగతాళి చేయు వానివలె నుండెను.

తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును త్వరపెట్టి– లెమ్ము ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండా నీ భార్యను ఇక్కడున్న నీ ఇద్దరు కుమార్తెలను తీసుకొని రమ్మని చెప్పిరి. అతడు తడువు చేసెను. అప్పుడు అతని మీద యెహోవా కనికరపడుట వలన ఆ మనుష్యులు అతని చేతిని, అతని భార్య చేతిని, అతని ఇద్దరు కుమార్తెలు చేతులును పట్టుకొని వెలుపలికి తీసుకొని వచ్చి ఆ ఊరి బయటనుంచిరి. ఆ దూతలు వారిని వెలుపలికి తీసుకొని వచ్చిన తరువాత – నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము.నీ వెనుక చూడకుము. ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించిపోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పెను. ఆదికాండము 19:10–17.

దేవుడు లోతును, అతని భార్య, కుమార్తెలను, వారు మంచి ప్రవర్తనగల వారని రక్షించలేదు, సొదొమ ప్రజలవలె దుర్మార్గంగా జీవించకపోయినా లోతు కూడ పాపిగానే జన్మించాడు, కాని తాను పాపినని లోతు దేవుని వద్ద ఒప్పు కున్నాడు. దేవుని కరుణలో విశ్వాసముంచాడు.

దేవుడు ఆదాముకూ, తన పినతండ్రి అబ్రాహాముకూ, విమోచకుని గురించి ఇచ్చిన వాగ్దానాన్ని లోతు కూడ విశ్వసించాడు. ఈ దుర్మార్గమైన పట్టణాలు నాశనం కావడానికి ముందే దూతలు లోతును పట్టణం వెలుపలికి పంపించారు. దేవుడు తనను అంగీకరించి తనపై విశ్వాస ముంచిన వారిని ఎల్లప్పుడూ రక్షిస్తాడు. హేబెలు దేవునిలో విశ్వాసముంచాడు. దేవుడు హేబెలును అంగీకరించాడు. నోవహు దేవుడు చెప్పిన దానిని అంగీకరించి ఆయనలో విశ్వాసముంచాడు. దేవుడు నోవహూనూ, జలప్రళయం నుండి రక్షించాడు.లోతు దేవునిని అంగీకరించి ఆయనపై విశ్వాసముంచాడు. దేవుడు నాశనమవుతున్న సొదొమనుండి లోతును రక్షించాడు.అప్పుడు యెహోవా సొదొమ మీదను గొమొఱ్ఱా మీదను, యెహోవా యొద్ద నుండి గంధకమును, అగ్నిని, ఆకాశము నుండి కురిపించి ఆ పట్టణములను ఆ మైదాన మంతటిని ఆ పట్టణములో నివసించిన వారి నందరిని నేల మొలకలను నాశనము చేసెను, ఆది. 19:24,25. లోతు సురక్షితంగా పట్టణం వెలుపలికి వచ్చాక దేవుడు సొదొమ గొమొఱ్ఱాలను నాశనం చేశాడు.దేవుడు పాపాన్ని అసహ్యించుకుంటాడు. నోవహు కాలంలో లోపాన్ని జల ప్రళయం ద్వారా నాశనం చేసిన విధంగా ఈ దుర్మార్గులైన ప్రజలను అగ్నితో నాశనం చేశాడు.

ఈ రెండు పట్టణాల నాశనం దేవుడు లేకుండా జీవించే వారికి ఏమి జరుగుతుందో తెలియజేయడానికి ఒక ఉదాహరణ అని దేవుడు 2పేతురు 2:6 లో అన్నాడు.

దేవుడు ఈ రోజు కూడ అలాగే ఉన్నాడు ఆయన మారలేదు. ఆయన ఇప్పుడు మనం చేసే పాపాలను చూస్తూ అసహ్యించుకుంటున్నాడు ఆయన తీర్పును ఎవ్వరూ తప్పించుకోలేరు. అయితే లోతు భార్య అతని వెనుక నుండి తిరిగి చూచి ఉప్పు స్థంభమాయెను, ఆదికాండము 19 :26.

దేవదూతలు లోతునూ, అతని భార్య,కుమార్తెలను సొదొమ బయటకు తెచ్చి వెనుకకు చూడకుండా కొండలకు పారిపొమ్మని ఆజ్ఞా పించాడు.కాని లోతు భార్య అవిధేయత వల్ల వెనుకకు తిరిగి చూచింది. లోతు భార్య హృదయంలో ఏమి ఉన్నదో దేవునికి తెలుసు. లోతు భార్య కయీను వంటిదే. ఆమె దేవునిలో విశ్వాసముంచలేదు. ఆమె వెనుకకు తిరిగి ఎందుకు చూచిందో దేవునికి తెలుసు.

సొదొమ ప్రజల పాప జీవితం ఆమెకు ఇష్టం. అందుకే ఆమె వెనుకకు తిరిగి చూసింది.సొదొమను విడిచిరావడం ఆమెకు ఇష్టం లేదు. ఆమె దేవుని హెచ్చరికను పెడచెవినిపెట్టి తనకు తానే నాశనాన్ని తెచ్చుకున్న మూర్ఖురాలు.ఎందుకంటే ఆమె వెనుకకు చూసిన మరుక్షణం ఉప్పుస్థంభంగా మారి పోయింది. దేవుడు శిక్షిస్తానని హెచ్చరించిన సంగతి మరచి పోడు. అబ్రాహాము,లోతు,సొదొమ గొమొఱ్ఱా దినాల్లో ఉన్న దేవుడే ఇప్పుడు కూడా ఉన్నాడు. ఆయన ఎల్లప్పుడు ఏకరీతిగా ఉన్నాడు.

తనలో విశ్వాసముంచిన వారిని ఆశీర్వదిస్తాననీ అవిధే యులైన వారిని శిక్షిస్తాననీ, ఆయన చేసిన వాగ్దానాలను ఆయన జ్ఞాపకం చేసుకుంటాడు. తన వాగ్దానాలను నెరవేరుస్తాడు.



శ్రీమతి రిబ్కా విక్రాంత్

# ముంగుర్తులు మరియు పోలికలు

ప్రియ, పరిశుద్ధత పాఠకులకు మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామమున వందనములు :-

పోలిక అనగా క్రొత్త నిబంధనలోని ఏదైన ఒక సంఘటన: "వస్తువు లేక వ్యక్తికి ముంగుర్తుగానున్న పాతనిబంధనలోని ఒక సంఘటన:" "వస్తువు లేక వ్యక్తి"

**క్రీస్తుకు ముంగుర్తులు:- వివిధ వ్యక్తులు**

1. **ఆదాము:** నూతన సృష్టిపై ఆయన ఆధిపత్యమునకు ముంగుర్తు, ఆదికాండము 1:28, రోమా 5:17-19, కొరింధీ 15:22,45,47 హెబ్రీయులకు 2:7-9
2. **నోవహు:** ఆయన రక్షించు జీవితమునకు ముంగుర్తు, ఆది 6:13,14,17,18, 1పేతురు 3:18-22
3. **అబ్రాహాము:** ఆయన జనకత్వము ముంగుర్తు. ఆది 6:13,14,17,18, 1పేతురు 3:18-22
4. **మెల్కీసెదెకు :** ఆయన యాజకత్వ సేవకు ముంగుర్తు. ఆది. 14:18,20; కీర్తనలు 110:4; హెబ్రీ. 5:8
5. **ఇస్సాకు:** ఆయన మరణమునకు ముంగుర్తు. ఆది. 22:2,8,10; మత్తయి 26:36,42,43
6. **యోసేపు:** పాతనిబంధనలో క్రీస్తుకు పరిపూర్ణమైన ముంగుర్తు.
   - అ. నిష్కారణముగా ద్వేషింపబడెను. ఆది. 37:4,8; యోహాను 15:25
   - ఆ. అపహసింపబడెను. ఆది. 3:19, లూకా 22:63
   - ఇ. వ్యతిరేకముగా కుట్రపన్నబడెను. ఆది. 37:20, యోహాను 11:53
   - ఈ. అంగీ తీసివేయబడెను. ఆది. 37:23, యోహాను 19:23,24
   - ఉ. వెండి నాణెములకు అమ్మబడెను. ఆది. 37:28, మత్తయి 26:14,16
   - ఊ. అబద్ధ సాక్ష్యము మోపబడెను. ఆది. 39:14, మత్తయి 26:61
   - ఎ. ఇద్దరు నేరస్తులతో బంధింపబడెను. ఆది. 40:1,3, లూకా 23:32,33
   - ఏ. తన స్వకీయులచేత తృణీకరింపబడెను. ఆది. 42:8 యోహాను 1:11
7. **మోషే:** ఆయన ప్రవచనాత్మకమైన సేవకు ముంగుర్తు. ద్వితీయోప. 18:15,18; హెబ్రీ. 3:5,6
8. **యెహోషువ:** ఆయన జయ జీవితమునకు ముంగుర్తు. యెహో. 1:3,5,6,8,9; యోహా. 10:17,18; 19:30.
9. **దావీదు:** ఆయన రాజ్యసేవకు ముంగుర్తు. 2సమూ. 7:1,17; మార్కు 11:10; ప్రక. 5:6; 22:16.
10. **సొలొమోను:** ఆయన జ్ఞానమునకు ముంగుర్తు. 1రాజు. 3:11,13; లూకా 4:22; యోహా. 7:46.
11. **ఏలియా:** ఆయనకు ముందు నడిచినవాడు. యెషయా 40:3,4; మత్తయి 17:11,12.
12. **ఎలీషా:** ఆయన సూచక క్రియలకు ముంగుర్తు. 2రాజు. 2:9; యోహా. 3:2 (ఎలీషా 14 సూచక క్రియలను చేసెను. అవి మిగతా పాతనిబంధన వ్యక్తులు (మోషే తప్ప) చేసిన సూచక క్రియలకంటే రెండింతలు ఎక్కువ)

13. **యోనా:** ఆయన పునరుత్థానమునకు ముంగుర్తు. యోనా 1:17; మత్తయి 12:40; 16:4; లూకా 11:29.

14. **యిర్మీయా:** ఆయన కష్టములకు దుఃఖములకు ముంగుర్తు. యిర్మీయా 3:20;5:1,5; 8:20,22;9:1; 10:19;11:19

15. **దానియేలు:** తండ్రిచేత ఆయన అంగీకరింపబడుటకు ముంగుర్తు. దానియేలు 9:23;10:11,19; మత్త. 3:17;17:5.

16. **యెహెజ్కేలు:** ఆయన ఉపమానములకు ముంగుర్తు.

యెహె. 17:2; 20:40; మత్త. 13:3 (పాతనిబంధన గ్రంథములో మొత్తం 69 ఉపమానములు పేర్కొనబడినవి. వాటిలో 23 ఉపమానములు ఒక్క యెహెజ్కేలు గ్రంథము లోనే ఉన్నవి.

17. **ఎజ్రా:** లేఖనముల యెడల ఆయనకుగల ఆసక్తికి ముంగుర్తు. నెహెమ్యా 8. మత్తయి 21:42; 22:29; మార్కు 12:10,24; లూకా 4:21;24:27; యోహా. 10:37.

18. **నెహెమ్యా:** పరిశుద్ధ పట్టణము యెడల ఆయనకుగల ఆసక్తికి ముంగుర్తు. నెహెమ్యా 1:2; మత్తయి 23:37-39; లూకా 19;14

19. **రూతు:** ఆయన సంఘమునకు ముంగుర్తు

20. **బోయజు:** సంఘము యెడల ఆయనకుగల ప్రేమకు ముంగుర్తు.

గత నెల ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :

**లూదియ**

గోగులమూడి, పెదనందిపాడు(మం), గుంటూరుజిల్లా

**పి. చిన్నారావు**

వినుకొండవారివీధి, బాప్టిస్టునగర్, విజయవాడ

## బైబిల్ క్విజ్ - 14 జవాబులు

1. పారాను (12:16)
2. హోషేయా (13:16)
3. పది సార్లు (14:22)
4. ఏడాది వయస్సు మేకపిల్ల (15:25)
5. 14,700 మంది (16:49)
6. బాదము పండ్లు (17:8)
7. అహరోను (18:28)
8. ఏడు దినములు (19:16)
9. 30 దినములు (20:29)
10. యెహోవా యుద్ధముల గ్రంథము (21:14)
11. యిరుప్రక్కల గోడలుగల ద్రాక్షతోట (22:24)
12. పెయోరు శిఖరము మీద (23:28)
13. మూడుసార్లు (24:10)
14. జిమ్రీ, కొజ్బీ (25:14,15)
15. 23,000 మంది (26:62)
16. తన సహోదరులకు (27:9)
17. మూడుసార్లు (12,21,28)
18. 7వ నెల, 1, 10, 15 (29:1,7,12)
19. 17, 26 అధ్యాయములు (13 వచనాలు)
20. 16,750 తులములు (31:52)
21. మనష్షే కుమారుడైన మాకీరు (32:40)
22. 40వ సంవత్సరం, 5వ నెల, మొదటి దినము
23. షిప్తాను కుమారుడైన కెమూయేలు (34:24)
24. ప్రధానయాజకుడు చనిపోవు వరకు (35:25)
25. మహల, తిర్సా, హొగ్లా, మిల్కా, నోయ (36:11)



# అక్షరయజ్ఞం



## బైబిల్ క్విజ్ - 15

ద్వితీయోపదేశకాండము 1 నుండి 25 వరకు

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఇశ్రాయేలీయులు బహు దినములు ఎక్కడ నివసించిరి?
2. లోతు సంతానమునకు స్వాస్థ్యముగా ఏ ప్రదేశము ఇచ్చిరి?
3. బాషాను రాజైన ఓగు మంచము కొలతలు ఏమిటి?
4. చంపిన వాడు పారిపోవుటకు యొర్దానుకు తూర్పున ఎన్ని పురములను మోషే ఏర్పాటు చేసెను?
5. 6వ ఆజ్ఞ ఏమిటి?
6. ఇశ్రాయేలీయులు యెహోవాను ఎక్కడ శోధించిరి?
7. తన ఆజ్ఞలను అనుసరించి నడుచుకొని వారికి ఎన్ని తరముల వరకు యెహోవా తన నిబంధన స్థిరపరచును?
8. దేవుడు మనకు ఆకలిని ఎందుకు కలుగజేసెను?
9. రాతి పలకలపై పది ఆజ్ఞలను ఎవరు వ్రాసెను?
10. అహరోను ఎక్కడ చనిపోయి పాతిపెట్టబడెను?
11. ఇశ్రాయేలీయులు శాపవచనములను ఏ కొండ మీద ప్రకటించవలెను?
12. మనుష్యులు ఏమి తినకూడదు?
13. ఇతర దేవతలను పూజించుటకు రమ్మని రహస్యముగా ప్రేరేపించిన వారికి విధించవలసిన శిక్ష ఏమిటి?
14. ఎన్ని సంవత్సరములకొకసారి ఆ యేటి పంటలో పదియవ భాగము తెచ్చి యింట ఉంచవలెను?
15. హెబ్రీయుడేగాని, హెబ్రీయురాలేగాని ఎన్ని సంవత్సరాలకు దాస్యము నుండి విడిపింపబడును?
16. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశము నుండి ఏ సమయములో బయలుదేరి వచ్చిరి?
17. ఇశ్రాయేలీయుల తమకు రాజుగా ఎవరిని నియమించుకొనవచ్చును?
18. ఏ గోత్రము వారు స్వాస్థ్యము పొందలేదు?
19. ఎంతమంది సాక్షుల మాట మీద ప్రతి విషయము స్థిరపరచబడును?
20. ఒక పురమును అనేక దినములు ముట్టడి వేయునప్పుడు వేటిని పాడుచేయకూడదు?
21. మొండివాడైన కుమారుడికి విధించవలసిన శిక్ష ఏమిటి?
22. 22వ అధ్యాయములో పేర్కొనబడిన జంతువులు ఏవి?
23. ఐగుప్తీయునికి పుట్టిన పిల్లలలో ఏ తరమువారు సమాజములో చేరవచ్చును?
24. ఏ పండ్లను కోయునప్పుడు పరిగెను తండ్రిలేనివారికి, విధవరాండ్రకు వదలవలెను?
25. ఆకాశము క్రింద నుండి వారి పేరు తుడిచివేయవలెనని చెప్పిన ఇశ్రాయేలీయుల యొక్క శత్రువులు ఎవరు?

**గమనిక :** ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం. కావున ప్రతి ఒక్కరూ ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొని బైబిలు జ్ఞానము సంపాదించటంతో పాటు బహుమతులు గెలుపొందవలసినదిగా కోరుచున్నాము.